Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 39 పేజీలు 8 వెల : 5 శనివారం 02 ఆగష్టు 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్న విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజి |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



# రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టాం

హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు

త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు

2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పూర్తి

దేశంలో అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్నది మన రాష్ట్రమే

గూడెం చెరువులో పెన్షన్లు అందచేసిన సిఎం చంద్రబాబు

కడప: హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం లోని గూడెం చెరువులో చేనేత కార్మికురాలు అలివేలమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు సీఎం పింఛను అందజేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వరకు సీఎం ఆటోలో వెళ్లారు. అక్కడ నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టామని, త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తి చేసి చెరువులన్నీ నింపుతాం అని తెలియజేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరువు అనేదే ఉండదని, రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి కోసం యువత వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రాకూడదని, త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతాయని హామీ ఇచ్చారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని, రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని అన్నారు. ఎపి రూ. 14 వేలు, కేంద్రం రూ. 6 వేలు మొత్తంగా రైతులకు రూ. 20 వేలు ఇవ్వబోతున్నాం అని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు అన్నారు. అర్హులైన వితంతువులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదని చెప్పారు. ఈ సందర్భంగా జగన్, వైకాపా నేతల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యేపైనా దూషణలకు దిగుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గురించి ఇష్టానుసారంగా నోరుపారేసుకున్న వ్యక్తిని మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొట్టేలా వ్యవహరించిన వ్యక్తి జగన్. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలి. నాయకుడే రెచ్చగొడితే ఇక కిందిస్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ప్రతిచోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండాలి. మభ్యపెట్టి, మోసం చేసి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు. సాక్షి పత్రికలో వచ్చిందని నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని అన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. 2028 డిసెంబర్ నాటికి తొలి దశ పనులను పూర్తిచేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చా. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మంచి కార్యక్రమాన్ని చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం. వైకాపా హయాంలో ఐదేళ్ల పాటు- విధ్వంసం చేశారు.. కేంద్ర పథకాలను నిలిపివేశారు. తల్లికి వందనం హామీని నిలబెట్టుకున్నాం.. ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. అమెరికాకు గ్రాండ్ క్యానియన్‌లా మనకు గండికోట ఉంది. దాన్ని ఆకర్షణీయ ప్రాంతంగా తయారు చేస్తాం. అక్కడ రూ.85కోట్లతో పనులు ప్రారంభిస్తాం. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు- చేస్తాం. గతంలో గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తిచేశా. హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టాం. 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు- గెలిపించేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు అన్నారు. మంత్రి సవిత, ఎ÷-మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



2వ

# ఆర్థికస్థితి విషమంగా ఉన్నా సంక్షేమం ఆగడం లేదు

ఏడాది పాలనలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమం

ఓటమి నుంచి పాఠం నేర్చుకోని జగన్

జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

జగన్ పింఛన్లు పెంచుతామని ప్రజలను మోసం దగా చేశారని..ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెట్టి 2047 కి రాష్ట్రాన్ని ప్రపంచంలోనే తెలుగుజాతిని అగ్రస్థానంలో ఉంచాలని కృషి చేస్తున్నారన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి ధ్వంసం చేయాలని ఆలోచించడం దురదృష్టకరమన్నారు. గంజాయి బ్యాచ్లకు బ్లేడ్ బ్యాచ్లకు బెట్టింగ్ బ్యాచ్లకు పరామర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు.

# కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

ఆర్థ్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు

తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు

పాదయాత్రలో బిఆర్ఎస్‌పైఘాటు విమర్శలు



2వ

# జగన్‌ను ఆపటం మీ తరం కాదు

హోంమంత్రి శాంతిభద్రతలు చూసుకోవాలి

విమర్శలుచేస్తూ కూర్చుంటే ఎలా

మాజీమంత్రి, వైకాపా నేత అంబటి విమర్శలు

జగన్ వస్తే విపరీతంగా జనం వస్తున్నారని మీరే ప్రచారం చేస్తున్నారు.. లా అండ్ ఆర్డర్ చూసుకోవాల్సిన హోం మంత్రి ఆ పని చేయటం లేదు.. హోం మంత్రి జగన్ విషయాలు మాట్లాడటం, తిట్టే కార్యక్రమాలు మాత్రమే చేస్తుందని రాంబాబు ఫైర్ అయ్యారు.. తల్లి, చెల్లి వాటాల గురించి చెప్తుంది.. మీ కుటుంబం గురించి మాకు తెలియదా అని రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.



2వ



2వ

# సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం

అధికారంలో ఉన్నవారిని దించడంలోనూ ముందుంటారు

వంటకంలో ఉప్పు లాంటి వారు...వారు లేకుంటే రాజకీయాలు లేవు

దిగజారుతున్న జర్నలిజం విలువలు...సోషల్ మీడియా పేరుతో అరాచకాలు

నవ తెలంగాణ దశమ వార్షికోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నానని అన్నారు.. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చన్నారు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే సీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు.

# యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం

800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం



2వ

# సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం





హైదరాబాద్: ప్రజాసమస్యలపైపోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని, వారిది రాజీలేనిపోరాటమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా సిఎం అన్నారు. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నానని అన్నారు.. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చన్నారు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే సీసీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. అయితే జర్నలిజం విలువలు దిగజారుతున్నాయని, ఇప్పుడు ప్రతి ఒక్కరు జర్నలిస్టుగా కనిపిస్తున్నారని అన్నారు. ఇందులో ఎవరు ఏమిటో మీరే చెప్పాలన్నారు. జర్నలిజం డెఫినేషన్ మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జర్నలిజం వృత్తిలో ఉన్నవాళ్లు తమ బాధ్యతను మరవకూడదన్నారు. సోషల్ మీడియా పేరుతో జర్నలిజంలోకి వస్తున్నా వారి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను వేరే చేయాలని.. వాళ్లను వేరుగా కూర్చోబెట్టాలని పాత్రికేయులకు సీఎం విజ్ఞప్తి చేశారు. వాళ్లు, మీరు ఒక్కటి కాదన్న భావనను ప్రజలకు కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ రోజు మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఎవరు పడితే వాడు జర్నలిస్ట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. పెన్ను పేపర్ ఇస్తే ఏబీసీడీలు కూడా రాయలేని వారు కూడా నేను జర్నలిస్ట్‌ని అంటారన్నారు. ఏం జర్నలిస్ట్ అని అడిగితే సోషల్ మీడియా జర్నలిస్ట్ అంటున్నారు. పేరు పక్కనే జర్నలిస్ట్ అని పెట్టుకుంటారు అదేదో వాళ్ల ఇంటిపేరు అయినట్టు– అంటూ వ్యాఖ్యానించారు. వాళ్ల తాతలు, ముత్తాతల నుంచి జర్నలిజంలోనే పుట్టి పెరిగినట్టు. జర్నలిస్ట్ ఎల్లయ్య, జర్నలిస్ట్ పుల్లయ్యా అని పెట్టు–కుంటు–న్నారు. వాడు ఎప్పుడైన జర్నలిజం స్కూల్‌లో చదివిండా? లేకపోతే ఓనమాలు మొత్తం అయినా వస్తాయా అంటే రెండూ రావు. ఒకప్పుడు ఈ రాజకీయ పార్టీలు సిద్ధాంతాన్ని పూర్తిగా నమ్మిన కార్డు హోల్డర్స్ అయిన జర్నలిస్టులు ఉండేవాళ్లు. లేదా జర్నలిజం చదివిన వాళ్లకు ఈ బాధ్యతలు ఇచ్చే వాళు .. వాళ్ల పనితనాన్ని బట్టి వాళ్లకు బాధ్యత పెంచేవాళ్లు. కానీ ఈ రోజు అదేమీ లేదు. రోడ్లమీద ఆవారా గా తిరిగేటోడు .. ఎక్కువ తిట్లొచ్చినోడు, ఏందంటే అదే మాట్లాడేటోడే జర్నలిజం అనే ముసుగు తొడుక్కొని అందరి పట్ల అసహ్యకరమైన భాషను ఉపయోగించే పరిస్థితులు వచ్చాయని ఆవేదన చెందారు. ఇలా జర్నలిజం ముసుగులో కొందరు ప్రెస్‌మీట్‌లు పెట్టినప్పుడు ముందు వరుసలో ధిక్కారంగా కూర్చుంటారు. మనమేదో లోకువ అయినట్టు–, వాళ్లేదే పెత్తనాన్ని చెలాయించడానికి వచ్చినట్లు– మన కళ్లలోకి చూస్తుంటారు. ఇంకా నన్ను చూసి నమస్కారం పెడతలేవు. నన్ను చేసి ఇంకా తల వంచుకుంటలేవు అని చూస్తుంటాడు. స్టేజీ దిగిపోయి పల్ల పల్ల చెంపలు పగులగొట్టాలని నాకు అనిపిస్తది. కానీ, పరిస్థితులు, హోదా అడ్డం వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇకపోతే ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నేతలు రాఘవులు, తమ్మినేని వీరభద్రం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం



నల్లగొండ: నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అ÷–కితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం నాడిక్కడ జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్కడ మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల సామర్థం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభించారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు 7న సీఎం ప్రారంభించారు. ఇప్పుడు ఒకటో యూనిట్‌ను జాతికి అంకితం చేసి పవర్‌గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. 3, 4వ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి. 5వ యూనిట్ 2026 మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్లాంటుకు మూడు కిలోమీటర్ల సమీపంలో దుబ్బతండా వద్ద ఉద్యోగుల నివాస సముదాయాల కోసం సుమారు 60 ఎకరాల్లో మెగా టౌన్‌షిప్ నిర్మించనున్నారు.

# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి



హైదరాబాద్: సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్‌ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు–డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్‌ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు– పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. నారా లోకేశ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి లేదని మాట్లాడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అన్ని రకాల అనుమతులు సాధించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది బీఆర్‌ఎస్ ప్రభుత్వం. మీకు అనుమానం ఉంటే ఈ అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోండి అని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎప్పుడైనా అడ్డుకున్నామా..? టీడీపీ అడ్డుకోలేదు. తెలుగు ప్రజలంతా ఒక్కటే అని సన్నాయి నొక్కులు నొక్కతున్నాడు. మీకు తెల్వకపోతే మీ నాన్నను అడగండి.. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకున్నామా..? లేకపోతే ఎన్నిసార్లు అడ్డుకున్నాం అని మీ నాన్నను అడగండి. అన్ని అనుమతులు వచ్చిన తర్వాత 2018లో రద్దు చేయండి, పనులు నిలిపివేయండి అని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా..? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు..ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే ..బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరితెగింపు మాటలు మాట్లాడుతున్నారు...సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. కృష్ణా నీళ్లను తరలించి నట్టుగా గోదావరి నీళ్లను తరలించుకు పోవాలని చూస్తున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు ఎలా అడ్డుకోవాలో మాకు తెలుసు.. మా హక్కులకోసం మేము మాట్లాడుతున్నాం.. మాకు హక్కులకు ఇబ్బంది కలగకుండా చేసుకుంటే మేము మాట్లాడము.. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడు తున్నాం అని మాట్లాడుతున్నారు.. తెలంగాణ ప్రజలకు కడుపు లేదా.. మా నీళ్లు మాకు రావొద్దా.. బతుకు దెరువు కోసం అడిగితే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడమా.. బాబ్లీ గురించి కొట్లాడిన మీ నాన్న కూడా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి నట్టేనా.. అవసరం అయితే బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టు కు వెళుతుంది.. బనకచర్ల ప్రాజెక్టు ఆపే వరకు పోరాడతాము.. మీరు కట్టి తీరుతాం అంటే మేము అడ్డుకొని తీరుతాం.. తెలంగాణ ను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కోట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు. అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఆర్థికస్థితి విషమంగా ఉన్నా సంక్షేమం ఆగడం లేదు



కాకినాడ: రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి విషమంగా ఉన్న పెద్ద ఎత్తున సంక్షేమం అమలు చేస్తున్నామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఏడాది పాలనలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమం చేస్తున్నామన్నారు. ఓటమి నుంచి పాటలు నేర్చుకోకుండా జగన్మోహన్ రెడ్డి అదే విధ్వంసం సృష్టిస్తున్నారన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి పర్యటనలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పై మంత్రి నిమ్మల రామానాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఒకటో తారీకు వస్తే పండగ వాతావరణం నెలకొంటుందని.. వైసీపీ పాలనలో వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచేందుకు ఐదేళ్లు పట్టిందన్నారు. జగన్ పింఛన్లు పెంచుతామని ప్రజలను మోసం దగా చేశారని..ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెట్టి 2047 కి రాష్ట్రాన్ని ప్రపంచంలోనే తెలుగుజాతిని అగ్రస్థానంలో ఉంచాలని కృషి చేస్తున్నారన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి ధ్వంసం చేయాలని ఆలోచించడం దురదృష్టకరమన్నారు. గంజాయి బ్యాచ్లకు బ్లేడ్ బ్యాచ్లకు బెట్టింగ్ బ్యాచ్లకు పరామర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. అవినీతిలో భాగస్వాములై, ప్రజలను లూటీ– చేసి జైల్లో ఉన్న వ్యక్తులను జగన్ పరామర్శిస్తున్నారు.. జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగం ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారని, వాటి గురించి మాట్లాడే అర్హతయే జగన్ కు లేదని విమర్శించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బయటకు వచ్చేవారు కాదన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఒకవేళ బయటకు వస్తే ప్రతిపక్ష నాయకులను హౌస్ అరెస్టులు చేసేవారు. ఐదేళ్లపాటు– కక్షలు వేధింపులు పాలనను ఎవ్వరూ మర్చిపోలేదు. జగన్ కు ప్రజాస్వామ్యం గురించి రాజ్యాంగం గురించి మాట్లాడే అర్హత లేదు. ఐదేళ్లపాటు– ఒక హిట్లర్ ముషారఫ్ వంటి వ్యక్తులు కూడా అసూయపడేలా పాలన చేశారు. ఐదేళ్ల జగన్ పాలన నుంచి ప్రజలు విముక్తి పొందారు. 1947లో బ్రిటిష్ పాలన నుంచి స్వతంత్రం లభిస్తే 2024లో రాక్షస పాలన నుంచి విముక్తి పొంది ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారు. జగన్ దొంగ ఏడుపులను అబద్దాలను నమ్మే పరిస్థితి రాష్ట్రంలో లేదు. అన్యాయం గా అరెస్టు చేస్తున్నారంటూ జగన్ మాట్లాడటం హాస్యాస్పదం. చట్టం తన పని తాను చేసుకోని వెళ్తుంది. తప్పు చేసిన వారే జైల్లో ఉన్నారని కక్ష సాధింపుగా ఎవరిని జైల్లో పెట్టలేదు. మిథున్ రెడ్డిని కూడా కూటమి అధికారంలోకి వచ్చాక జైల్లో పెట్టలేదని సంవత్సరం పాటు– విచారణ దర్యాప్తు చేసి ఆధారాలు అన్నిటిలతోనే అరెస్టు చేశాం. అరెస్టు అవకుండా మిథున్ రెడ్డి న్యాయస్థానానికి వెళితే అవి కూడా తిరస్కరించాయి. ప్రజల సొమ్ములను లూటీ– చేసారని ఆధారాలు ఉండబట్టే కోర్టులు బెయిల్ ఇవ్వడానికి తిరస్కరించాయి. ప్రైవేట్ చేతిలో ఉండే లెక్కల వ్యాపారాన్ని జగన్ తన చేతిలోకి తీసుకున్నారా లేదా చెప్పాలి. బ్రాందీ అమ్మకం సర్కార్ పేరు మీద జగన్ చేతిలో ఉందో లేదో చెప్పాలి. రోడ్డు పక్కన అమ్మే జామకాయలు బండి దగ్గర కూడా ఫోన్ పే ఉంటు–ందని, సర్కార్ నిర్వహించే బ్రాందీ షాపుల్లో ఎందుకు ఫోన్ పే పెట్టలేదు. ఐదేళ్లపాటు– సర్కార్ పేరు చెప్పి విచ్చలవిడిగా ప్రజల సొమ్ము లూటీ– చేశారు. వైసీపీ పాలనలో జగన్ వెనకేసిన కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వెనక్కి తీసుకురావాలని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి నిమ్మల వ్యాఖ్యానించారు.

# కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

వికారాబాద్: బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు– రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు– పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్.

ఇవా(శుక్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్.

బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది... దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ పరిగి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య ఉద్దేశం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం, వారి సమస్యలు తెలుసుకోవడం అని ఆయన స్పష్టంగా తెలిపారు. మేము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ పాదయాత్రను ప్రారంభించాం. ఇది కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదు. ప్రజల జీవితాల్లో ఎదుర వుతున్న వాస్తవాలను నేరుగా తెలుసుకోవడానికి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఇదొక సాధనంలా వుంది,' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ యాత్రల నుండి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వరకు పాదయాత్రలు దేశ ప్రజలను చైతన్యపరిచిన ఉదాహరణలుగా నిలిచాయని గౌడ్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రలు కూడా ప్రజల్లో కొత్త ఆశలు నింపాయన్నారు. అదే దారిలో టీ–పీసీసీ ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు– రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులతో తాము అధికారం చేపట్టామని, అయినప్పటికీ ప్రతి నెలా 6 వేల కోట్ల అప్పు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గౌడ్ వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిబంధనపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు–బడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకే స్పందనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. వారికి న్యాయం చేయడమే మా లక్ష్యం, అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# జగన్‌ను ఆపటం మీ తరం కాదు



అమరావతి: ఇచ్చిన హామీల పక్రియ సంగతి మర్చిపోయి జగన్ కట్టడి కోసం పనిచేస్తున్నారని, 164 సీట్లు తెచ్చుకుని మంచి పాలన చేయాల్సిన మీరు జగన్ నామ జపం చేస్తున్నారని వైసీపీనేత, మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శించారు.. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. .. చిట్టి నాయుడు దెబ్బకు చంద్రబాబు బుర్ర కూడా పోయిందన్నారు.. జగన్ ను ఆపటం మీ తరం కాదు.. జగన్ వస్తే విపరీతంగా జనం వస్తున్నారని మీరే ప్రచారం చేస్తున్నారు.. లా అండ్ ఆర్డర్ చూసుకోవాల్సిన హోం మంత్రి ఆ పని చేయటం లేదు.. హోం మంత్రి జగన్ విషయాలు మాట్లాడటం, తిట్టే కార్యక్రమాలు మాత్రమే చేస్తుందని రాంబాబు ఫైర్ అయ్యారు.. తల్లి, చెల్లి వాటాల గురించి చెప్తుంది.. మీ కుటుంబం గురించి మాకు తెలియదా అని రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు ఇష్టానుసారం పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు.. రాజధాని, పోలవరం నిర్మాణం సంగతి మర్చి పోయారని మండిపడ్డారు.. తమ మంత్రి వర్గంలో ఉన్నవాళ్ళు జైళ్లకు పంపుతున్నారు.. అయితే ఏమవుతుంది.. రేపు మావాళ్ళు అధికారంలోకి వచ్చాక మా వాళ్ళు ఇదే చేయమంటారు కదా..? అన్నారు.. కొంతమంది ఐపీఎస్ అధికారులపై టీ–డీపీ అధికారంలోకి అక్రమ కేసులు పెట్టిందని.. మీరేమీ అతీతులు కాదన్నారు. రాజకీయంగా మమ్మల్ని అణగదొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని.. నిబంధనల ప్రకారం పనిచేయాలని సూచించారు.. లోకేష్ ఇప్పుడు హై క్యాష్.. అధికారం మూన్నాళ్ళ ముచ్చట అని తెలుసుకోవాలన్నారు.. ప్రసన్న కుమార్ రెడ్డి ఒక మహిళను ఇష్టానుసారం మాట్లాడారని మీ అభియోగం.. ఆయన మీద కేసులు పెట్టారు కదా.. ఎందుకు దాడి చేశారు.. మా నాయకుడ్ని మేం పరమర్శకు తప్పేంటి. వాళ్ళు నేరారోపణ చేయబడిన వ్యక్తులు తప్ప నేరస్తులు కాదు.. ఆ లెక్కకు వస్తే చంద్రబాబు కూడా జైళ్లో ఉన్నారు.. చిట్టినాయుడు పిట్ట కథలు గతంలో పర్యటనల సందర్భంగా చాలా విన్నాం.. ఈశ్వర్ కు వీళ్లకు జరిగిన లావాదేవీలపై సెటిల్మెంట్ కోసం సింగపూర్ వెళ్ళారు.. డౌట్ ఉంటే కనుక్కోవాలి.. డిస్టిల్రరి కంపెనీ లు ఏమి కొనుక్కుంటే ఎవరికి సంబంధం.. కట్టు–కదలతో వైసీపీ వాళ్లను వేధిస్తున్నారు.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జైలులో ఉన్న సమయంలో ప్రజాధారణకు ఇప్పుడు ఉన్న ప్రజాదరణకు చాలా తేడా ఉంది.. జగన్ పర్యటనల సమయంలో జనం వచ్చిన విజువల్స్ చూపించాల్సిన అవసరం లేదు.. విజువల్స్ మార్ఫింగ్ చేయాల్సిన దుస్తితి మాకు లేదు.. జనం రాకపోతే అసలు లాఠీఛార్జ్ ఎందుకు చేశారు.. హోం మంత్రి గారు సమాధానం చెప్పాలి.. వాళ్ళు ఎంత కట్టడి చేస్తే అంత జనం వస్తున్నారు.. చంద్రబాబు మా తోకలు కట్ చేయటం కాదు.. మా తోకలు జనం కట్ చేశారు.. మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి.. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్ మీద ఎన్ని మాటలు చెప్పినా నమ్మరు.. గతంలో వైఎస్ మీద ఇప్పుడు జగన్ మీద వ్యక్తిత్వ హననం చేయాలని చూస్తున్నారు.. టీ–డీపీ హయాంలో మామీద పెట్టిన కేసులు ఒక్కటి నిలబడ్డా నన్ను అడగండి.. ఒక్క కేసు కూడా నిలబడదు.. అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

ఉత్తేజిత దినపత్రిక





## నూతనంగా మంజూరైన స్పౌస్( జీవిత భాగస్వామి )పింఛన్ల పంపిణీ అందజేసిన :ఎమ్మెల్యే గిత్త

**వితంతువులకు అండగా కూటమి ప్రభుత్వం:- మున్సిపాలిటీ పరిధిలో వార్డులలో, అల్లూరులో అర్హులైన వారికి పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే.**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ ఆగస్టు 01**

: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి వృద్ధులు వికలాంగులు వితంతువులను ఆదుకునేందుకు కోసం మూడు వేల రూపాయలు ఉన్న పింఛన్లు 4వేల రూపాయలకు పెంచి తాము అధికారంలో లేని సమయంలోని నెల లలో కూడా 4000 రూపాయల పెన్షన్ను అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. శుక్రవారం నందికొట్కూరు మున్సిపాలిటీ కి నూతనంగా మంజూరైన స్పౌజ్ పింఛన్లను, మరియు అల్లూరు గ్రామంలో ఆయన వితంతు మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాలైన సమస్యలను పరిష్కరిస్తూ సంక్షేమం అభివృద్ధి కై అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా లక్ష మంది వితంతువులకు ( స్పౌస్)నూతనంగా పింఛన్లను మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హాయంలో భర్త లు చనిపోయినటువంటి వితంతువులకు నూతన పింఛన్లు మంజూరు చేయడంలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించారన్నారు. అలాగే వెయ్యి రూపాయలు పెంచేందుకు ఐదు సంవత్సరాల కాలం పట్టిందని ఆయన విమర్శించారు. పేదలకు అండగా చేయూతనిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ, కౌన్సిలర్స్ భాస్కర్ రెడ్డి, ధర్మారెడ్డి, టిడిపి పట్టణ నాయకులు బొల్లవరం అయ్య రాజు, వేణు, బ్రహ్మయ్య ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

## 17 వ వార్డులో అర్హులకు నూతన పింఛన్లను పంపిణీ చేసిన : మున్సిపల్ చైర్మన్, కమిషనర్

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఆగస్టు01:**




నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబా పేట 17వ వార్డు (హాస్పిటల్ రోడ్, సచివాలయం: 21161008) పరిధిలో అర్హులకు స్పౌస్ (జీవిత భాగస్వామి) ఫించన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి పాల్గొని లబ్ధిదారులకు ఫించన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అర్హులైన వారికి సకాలంలో మద్దతు అందించేందుకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ అబ్దుల్ రవూఫ్, డి. రమేష్, వి.ఆర్ శ్రీను, లాలు ప్రసాద్, సప్లయర్ సత్యనారాయణ, వార్డు సచివాలయ అడ్మిన్ సోఫియా, వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్ రాంబాబు, డిజిటల్ అసిస్టెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగోవ వార్డు లో కొత్త పింఛన్ల పంపిణీ చేసిన: వార్డు కౌన్సిలర్ బోయ జయమ్మ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ ఆగస్టు01:**



నందికొట్కూరు నియోజవర్గం నందికొట్కూరు ఎన్టీఆర్ పింఛన్ భరోసా పథకం కింద వితంతు పెన్షన్ల పంపిణీ లో భాగంగా ఈ నెలలో స్పౌజ్ కేటగిరీలో కొత్తగా చేరిన 1,09,155 మంది మహిళలకు ఒక్కొక్కరికి 4000 చొప్పున నగదు అందుతుంది.ఈమధ్యకాలంలో పెన్షన్ తీసుకునే భర్తలను కోల్పోయిన మహిళలను ఈ కొత్త లబ్ధిదారుల జాబితాలో చేర్చడం జరిగింది ఇది ఎంతోమంది నిరుపేద వితంతు మహిళలకు ఆర్థికంగా అండగా నిలవనుంది మంజూరైన వారికి పెన్షన్ నగదును వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేసిన వార్డు కౌన్సిలర్ బోయ జయమ్మ మరియు వార్డు ఇంచార్జ్ బోయ శేఖర్,మరియు వార్డు వార్డు నాయకులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాలెగావ్ కేసులో కొత్త విషయాలు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో నిందితులందరినీ ముంబయిలోని ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించిన క్రమంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నాటి యూపిఎ హయాంలో జరిగిన ఈ కేసులో సాధ్వి ప్రజ్ఞా ఠాకూర్‌పై నేరం మోపారు. తాజా తీర్పుతో ఆమెతో పాటు పలువురు నిర్దోషులుగా తీర్పువచ్చింది. ఈ క్రమంలో నాటి కేసు విచారణ బృందంలో ఉన్న మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ మాట్లాడుతూ కీలక ఆరోపణలు చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌ను అరెస్టు చేయాలని అప్పట్లో తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. దీంతో ఇప్పుడు ఈ విషయం సంచలనంగా మారింది. అంటే ఇదంతా కుట్రపూరితంగా సాగిందని తెలుస్తోంది. శుక్రవారం ముజావ్ ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు దర్యాప్తునకు సంబంధించి కొంతమంది వ్యక్తులను అరెస్టు చేయాలని తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. వారిలో రామ్ కల్సంగ్రా, సందీప్ దాంగే, దిలీప్ పాటిదార్‌తో పాటు- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కూడా ఉన్నారన్నారు. అలాంటి ప్రభావం చూపే వ్యక్తిని అరెస్టు చేయడం అంటే అది తన శక్తికి మించిందన్నారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న పరమ్‌బీర్ సింగ్‌తో పాటు- మరికొంతమంది ఉన్నతాధికారులు ఈ ఆదేశాలను తనకు ఇచ్చినట్లు- ఆయన తెలిపారు. వారి సూచనల ప్రకారం.. తనకు సాయం చేసేందుకు రాష్ట్రం నుంచి దాదాపు పది మంది సిబ్బందిని సమకూర్చారన్నారు. నిధులు సమకూర్చడంతో పాటు- అధికారికంగా రివాల్వర్ కూడా జారీ చేశారని ముజావ్ తెలిపారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశాలను
పాటించేందుకు నిరాకరించడంతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. ఆ తర్వాత వాటన్నింటిలో తాను నిర్దోషిగా బయటకు వచ్చినట్లు- వెల్లడించారు. మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. అప్పట్లో ఈ కేసు పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు- రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్‌కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణిలను ప్రధాన నిందితులుగా పేర్కొంటూ కేసు నమోదైంది. ఈ కేసుపై ముంబయిలోని ప్రత్యేక కోర్టులో గురువారం విచారణ జరగ్గా.. నిందితులందరి నీ నిర్దోషులుగా ప్రకటించింది.

# సంపన్నుల ఆధిపత్యంపై జో బైడెన్ ఆందోళన

అమెరికాలో సంపన్నుల ఆధిపత్యం పెరుగుతోం దని ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ వార్నింగ్ ఇచ్చారు. అది ప్రమాదకరంగా మారుతోందన్నారు. జో బైడెన్ నుంచి మరికొన్ని రోజుల్లో కొత్తగా ఎన్నికైన ట్రంప్ దేశాధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో బైడెన్ చివరి ప్రసంగం చేశారు.

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఫేర్‌వెల్ ప్రసంగం చేశారు. అమెరికాలో సంపన్నుల ఆధిపత్యం పెరుగుతోందని వార్నింగ్ ఇచ్చారు. అది ప్రమాదకరంగా మారుతోంద న్నారు. దశాబ్ధాల రాజకీయ కెరీర్‌కు స్వస్తి పలుకుతూ.. బైడెన్ మీడియాతో మాట్లాడారు. అత్యంత సంపన్నమైన, శక్తివంతమైన, ప్రభావంతమైన వ్యక్తుల చేతుల్లో అధికారం ఉన్నదని, ఇది యావత్తు ప్రజాస్వామ్యానికి ప్రమాదంగా మారుతోందని, మన ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛకు భంగం కలుగుతోందని బైడెన్ ఆందోళన వ్యక్తం చేశారు. 82 ఏళ్ల బైడెన్ శ్వేతసౌధం నుంచి చివరి టీవీ ప్రసంగం చేశారు. వాతావరణ మార్పులు, సోషల్ మీడియా దుష్ ప్రచారంపై వార్నింగ్ ఇచ్చారు.

తన సింగిల్ టర్మ్ పాలనలో సాధించిన ఘనతల గురించి ఆయన వివరించారు. ఉద్యోగాల కల్పన, మౌళికసదుపాయాలపై ఖర్చు, ఆరోగ్య పరిరక్షణ, కోవిడ్ నుంచి బయటపడడం, మళ్లీ దేశాన్ని నెంబర్ వన్ స్థానంలో ఎలా నిలిపారన్న అంశాలను ఆయన తన ప్రసంగంలో చెప్పారు. తాము చేసిన పని ఫలితాలు అందాలంటే ఇంకా సమయం పడుతుందన్నారు. మేం విత్తనాలు నాటామని, అవి పెరుగుతాయని, కొన్ని దశాబ్ధాల పాటు ఆ పుష్పాలు వికసిస్తాయన్నారు.

అమెరికా ప్రజలపై సమాచార దాడి జరుగుతోందని, తప్పుడు సమాచారం ప్రచారం ఎక్కువగా ఉందని, దీంతో అధికార దుర్వినియోగం జరుగుతోందన్నారు. మెటా లాంటి సోషల్ మీడియా కంపెనీలను ఆయన తీవ్రంగా



తప్పుపట్టారు. సోషల్ మీడియాలో ఫ్యాక్ట్ చెకింగ్ జరగడం లేదన్నారు. అబద్ధాలతో నిజాన్ని కప్పిపుచ్చుతున్నారన్నారు.



## 'హిండెన్‌బర్గ్' పేరు వెనుక కథ ఏమిటో తెలుసా..?

అమెరికాకు చెందిన షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ కు ఆ పేరు ఎలా వచ్చిందో తెలుసా..?

'హిండెన్‌బర్గ్' పేరు వెనుక కథ ఏమిటో తెలుసా..?

సంచలన ఆరోపణలతో వార్తల్లో నిలిచిన అమెరికాకు చెందిన షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూతపడిన విషయం తెలిసిందే. బడా వ్యాపార సంస్థలకు వణకుపుట్టించిన ఈ సంస్థకు 'హిండెన్‌బర్గ్' అన్న పేరు ఎలా వచ్చిందో తెలుసా..? 'హిండెన్‌బర్గ్' అనేది జర్మనీకి చెందిన ప్రయాణికుల హైడ్రోజన్ ఎయిర్ షిప్ పేరు. 1937లో అమెరికాలోని న్యూజెర్సీలో ప్రమాదానికి గురైంది. 35 మంది మరణించారు. ఈ ప్రమాదానికి కారణం మానవ తప్పిదమే అని తర్వాత దర్యాప్తులో తేలింది. ఈ ఉదంతాన్ని ఉటంకిస్తూ.. హిండెన్‌బర్గ్ పేరును తమ సంస్థకు పెట్టడానికి గల కారణాన్ని అండర్సన్ వెబ్‌సైట్‌లో ఇలా వివరించారు. 'హిండెన్‌బర్గ్‌ఎయిర్ షిప్ దుర్ఘటన పూర్తిగా మానవుడు సృష్టించిన విపత్తు. మండే స్వభావం ఉన్న హైడ్రోజన్ నింపిన బెలూన్‌లో 100 మందిని ఎక్కించారు. గతంలో ఇలాంటి ఎయిర్‌షిప్‌లకు ప్రమాదాలు జరిగినా.. నిర్వాహకులు పట్టించుకోలేదు. మేము కూడా మానవులు ఉద్దేశపూర్వకంగా సృష్టించిన విపత్తులు మార్కెట్లో తిరుగుతుంటే వాటిని అన్వేషిస్తాం. అవి బాధితులను ఆకర్షించడానికి ముందే వాటిని వెలుగులోకి తీసుకొస్తాం' అని తెలిపారు.

## సౌదీ షాక్.. వర్క్ వీసా కావాలంటే జాబ్ లెటర్ ఉండాల్సిందే



సౌదీ అరేబియాలో పనిచేస్తున్న లేదా ఉపాధి కోసం కొత్తగా అక్కడికి వెళ్లాలనుకునే వాళ్లకు ఆదేశం షాక్ ఇచ్చింది. వర్క్ వీసా జారీకి సంబంధించి నిబంధనల్ని మరింత కఠినతరం చేస్తూ, కొత్త నిబంధనల్ని అమల్లోకి తీసుకొచ్చింది. అలాగే వీదేశీ కార్మికుల రెసిడెన్సీ పర్మిట్ నిబంధనల్ని కూడా సవరించింది. సౌదీ అరేబియాలో పనిచేస్తున్న లేదా ఉపాధి కోసం కొత్తగా అక్కడికి వెళ్లాలను కునే వాళ్లకు ఆదేశం షాక్ ఇచ్చింది. వర్క్ వీసా జారీకి సంబంధించి నిబంధనల్ని మరింత కఠినతరం చేస్తూ, కొత్త నిబం ధనల్ని అమల్లోకి తీసుకొచ్చింది. అలాగే వీదేశీ కార్మికుల రెసిడెన్సీ పర్మిట్ (ఇకామా) నిబం ధనల్ని కూడా సవరించిం ది. వర్క్ వీసా జారీకి ఇకపై 'జాబ్ లెటర్' తప్పనిసరి కానున్నది. మార్పులు జనవరి 14 నుంచి అమల్లోకి వస్తున్నాయని భారత విదేశాంగ శాఖ, ఆ దేశంలోని భారతీయ సంఘాలు వెల్లడించాయి. వర్క్ వీసాపై సౌదీ వెళ్లాల నుకునే భారతీయులు ఇకపై తమ విద్య, వృత్తికి సంబంధించి అర్హతలపై ముందస్తు వెరిఫికేషన్ పూర్తిచేయాల్సి ఉంటుంది. వీసా నిబంధనల్లో చేసిన మార్పుల వల్ల సౌదీ అరేబియాలో ఉన్న సుమారు 24 లక్షల మంది ప్రవాస భారతీయులపై ప్రభావం పడుతుందని భావిస్తున్నారు.

# గురి పెడితే మటాషే.. ఏమిటీ హిండెన్‌బర్గ్..?

ఇది అమెరికాకు చెందిన షార్ట్ సెల్లింగ్ సంస్థ. ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగందాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లను కూడా వణికించింది. అయితే, తాజాగా హిండెన్‌బర్గ్‌ను మూసివేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ తాజాగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో హిండెన్‌బర్గ్ గురించి కొన్ని విషయాలు మీకోసం.. అమెరికాలోని న్యూయార్క్ కేంద్రంగా ఈ సంస్థ పనిచేస్తు న్నది. ప్రపంచవ్యాప్తంగా కంపెనీల్లో జరిగే అవకతవకలు, మోసాలను గుర్తించడం, పెట్టుబడులు, రుణాలు, డెరివేటీవ్‌లను విశ్లేషించడం దీని పని. ఆర్థికరంగంలో ఉద్దేశపూర్వకంగా సృష్టించే కృత్రిమ విపత్తు లను గుర్తించడమే తమ పని అని కంపెనీ వెబ్‌సైట్‌లో స్వయంగా వెల్లడించింది. అంతేకాదు ఈ కంపెనీ షార్ట్‌సెల్లింగ్‌లో కూడా పెట్టుబడులు పెడుతుంది.



**2017లో ఏర్పాటు**

'హిండెన్‌బర్గ్' కంపెనీని 2017లో నాథన్ అండర్సన్ (38) ఏర్పాటు చేశారు. అమెరికాలోని కనెక్టికట్ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత కొన్నేళ్లు ఇజ్రాయెల్‌లోని జెరూసలెంలో అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేశాడు. తిరిగి అమెరికాకు వచ్చాక ఫ్యాక్ట్ సెట్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీ లో చేరాడు. కంపెనీల్లో జరిగే ఆర్థిక అవకతవకలను గుర్తించటంలో అండర్సన్‌కు మంచి పట్టు ఉంది. కార్పొరేట్ ప్రపంచంలో అతిపెద్ద కుంభకోణంగా చెప్పుకొనే బెర్నీ మడాఫ్ మోసపూరిత లావాదేవీల గుట్టును విప్పిన వారిలో ఒకరైన హరీ మార్కోపో లోస్‌తో కలిసి అండర్సన్ 'ప్లాటినం పార్ట్‌నర్స్' అనే సంస్థపై దర్యాప్తు కోసం కలిసి పనిచేశారు. ఇదే సమయంలో షార్ట్ సెల్లింగ్, పెట్టుబడులు, రుణాలు, డెరివేటీవ్ లను విశ్లేషించడం, ఆర్థిక మోసాల గురించి లోతుగా అధ్యయనం చేశాడు. ఆ తర్వాతే హిండెన్‌బర్గ్ కంపెనీని ఏర్పాటు చేశాడు.

**హిండెన్‌బర్గ్ నెట్‌వర్క్ ఏమిటి?**

హిండెన్‌బర్గ్ సంస్థలో వాస్తవంగా పనిచేసేది తొమ్మింది మంది ఉద్యోగులే. అయినప్పటికీ, 60కి పైగా దేశాల్లోని మాజీ టాప్ బ్యూరోక్రాట్లు, కార్పొరేట్ కంపెనీ ఉద్యోగులు, ఆర్థిక సంస్థలతో 'హిండెన్‌బర్గ్ రీసెర్చ్'కు మంచి సంబంధాలు ఉన్నాయి. వికీలీక్స్, ఐసీఐజే నేతృత్వంలో బయటపడ్డ పాండోరా పేపర్స్, పెగాసస్, పనామా పేపర్స్ ఉదంతాల్లో కీలకపాత్ర పోషించిన టీమ్.. హిండెన్‌బర్గ్‌కు అనుబంధ సేవలు అందిస్తాయని వార్తలు వచ్చాయి.

**హిండెన్‌బర్గ్ విశ్వసనీయత ఏమిటి?**

హిండెన్‌బర్గ్ ఏదైనా కంపెనీని లక్ష్యంగా చేసుకొంటే తొలుత ఆరు నుంచి రెండేండ్ల కు పైగా ఆ కంపెనీకి సంబంధించిన పబ్లిక్ రికార్డులు, అంతర్గత కార్పొరేట్ పత్రాలను పరిశీలించి, కంపెనీ ప్రస్తుత, మాజీ ఉద్యోగుల ద్వారా సమాచారం సేకరిస్తుంది. ఆ తర్వాత హిండెన్‌బర్గ్‌తో కలిసి పనిచేసే బయటి బృందానికి వాటిని చేరవేస్తుంది. తర్వాత ఆ బృందం సదరు కంపెనీ షేర్లలో షార్ట్ పొజిషన్లు తీసుకొంటాయి. ఇలా.. అక్రమాలకు పాల్పడుతున్నట్టు అనుమానం ఉన్న కంపెనీలో పరోక్షంగా షేర్లను కొనుగోలు చేసి.. అసలు వాస్తవాలను రాబట్టడం హిండెన్‌బర్గ్ విధానం. ఇలా 2017 నుంచి ఇప్పటివరకూ 16కు పైగా కంపెనీలను లక్ష్యంగా చేసుకొని ఆయా కంపెనీలు అవకతవకలకు పాల్పడ్డట్టు హిండెన్‌బర్గ్ ఆరోపించింది. ఇందులో 99 శాతం కేసుల్లో (అదానీ గ్రూప్‌పై అంశం కాకుండా) ఆరోపణలు నిజమని రుజువైంది.

**దివాళా అంచుకు చేరాల్సిందే..**

2020లో అమెరికాలోని నికోలా మోటర్ కంపెనీపై హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక సంచలనంగా మారింది. నికోలా మోటర్ కంపెనీ పేర్కొన్నట్టు ఎలక్ట్రిక్ ట్రక్కుల వేగానికి సంబంధించి కొన్ని అనుమానాలు ఉన్నాయని, నిజాలు దాస్తూ.. ఇన్వెస్టర్లను, కస్టమర్లను సదరు కంపెనీ మోసపుచ్చుతున్నదని 'హిండెన్‌బర్గ్' ఆరోపించింది. కంపెనీలో అవకతవకలు జరిగినట్టు అనంతరం జరిపిన దర్యాప్తులో బయటపడటంతో కంపెనీ స్టాక్ విలువ 56 శాతం మేర పతనమైంది. 'హిండెన్‌బర్గ్' ఆరోపణలు సంచలనంగా మారడంతో అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) రంగంలోని దిగింది. తమ దర్యాప్తులోనూ కంపెనీలో మోసం జరిగినట్టు గుర్తించారు. దీంతో కంపెనీ ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. కంపెనీ దివాళా తీసే స్థాయికి చేరింది. దీంతో సబ్సిడరీస్‌తో కలిపి కంపెనీ పేరును నికోలా కార్పొరేషన్‌గా మార్చారు. లార్డ్‌స్టోన్ మోటార్స్ కార్ప్ (యూఎస్), కండి (చైనా), క్లోవర్ హెల్త్ (యూఎస్), టెక్నోగ్లాస్ (కొలంబియా), ఆన్‌లైన్ బెట్టింగ్ ఆపరేటర్ 'డ్రాఫ్ట్‌కింగ్స్', జియోథర్మల్ పవర్‌ప్లాంట్స్ 'ఓర్మట్ టెక్నాలజీస్', ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ 'మెల్లెన్ టెక్నాలజీస్', చైనాకు చెందిన బ్లాక్‌చైన్, క్రిప్టోమైనింగ్ కంపెనీ 'ఎస్‌వోఎస్'లో అవకతవకలను హిండెన్‌బర్గ్ గుర్తించింది. అనంతర కాలంలో ఇవి దాదాపుగా నిజమేనని తేలింది.

**రూ.12 లక్షల కోట్లు ఆవిరి**

ఇక రెండేళ్ల క్రితం హిండెన్‌బర్గ్ రిసెర్చ్.. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదని, స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీల షేర్ల విలువ పెరిగేలా అక్రమాలకు దిగుతున్నదని సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగినది విదితమే. చివరకు అదానీ వ్యాపార విస్తరణకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు సహకరించిందని, దీనిపై లోతుగా దర్యాప్తు జరుగాలని పార్లమెంట్‌లో విపక్షాలన్నీ పట్టుబట్టినదీ తెలిసిందే.

ఉత్తేజిత దినపత్రిక

# సహనం నశించింది అసంతృప్తితో ఉన్న ఉద్యోగులు స్థానిక ఏపీఎస్ఆర్టీసీ



కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి

. ఎమ్మిగనూరు ఆగస్టు 1 శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపో నందు సహనం నశించింది అసంతృప్తితో ఉన్న ఉద్యోగులు ఆలస్యం అవుతున్న డ్రైవర్, కండక్టర్ల చార్ట్ కౌన్సిలింగ్ చేయవలసిందిగా పలువురు ఎమ్మిగనూరు డిపో లని ఉద్యోగులు డిపో మేనేజర్ గారికి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి. చేశారు.

ఎమ్మిగనూరు డిపో నందు చార్ట్ కౌన్సిలింగ్ చేసి సుమారుగా రెండు సంవత్సరములు కావస్తున్నది. ఇతర డిపోలలో కర్నూలు జిల్లాలో మా ఎమ్మిగనూరు చార్ట్ కౌన్సిలింగ్ అయిన తర్వాత రెండుసర్లు చాట్ కౌన్సెలింగ్ అన్ని డిపో లలో జరిగింది. కానీ మా డిపోలో మాత్రం డ్రైవర్ కండక్టర్లు చాట్ కౌన్సిలింగ్ జరగక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నాము. ఈ విషయమై తమరికి యూనియన్లు మరియు స్వతహాగా డ్రైవర్ కండక్టర్లు కూడా ఎన్నిసార్లు చార్ట్ కౌన్దసిలింగ్ చెప్పినా ప్రస్తావించిన ఫలితం లేకపోయింది. కావున యూనియన్లకు సంబంధం లేకుండా డ్రైవర్ కండక్టర్లు వెంటనే చార్ట్ కౌన్సిలింగ్ చేయవలెనని తమరిని విజ్ఞప్తి చేస్తూ. చార్ట్ కౌన్సిలింగ్ ఆలస్యం అయినందువల్ల ఎమ్మిగనూరు డిపోలో డ్రైవర్ కండక్టర్లుగా పనిచేస్తున్న మేము సంతకాల సేకరణ చేసి తమరితోపాటు జిల్లా కలెక్టర్ గారికి కూడా కర్నూలుకు పంపదలిచాము. ఈ విషయమై త్వరితగా తమరు మా విజ్ఞప్తిని ఆలకించి చాట్ కౌన్సిలింగ్ చేయవలసిందిగా సవినయంగా కోరుకొనుచున్నాము. అంటూ దాదాపు

125 మంది ఎమ్మిగనూరు డిపో లోని సిబ్బంది ఒక వినతి పత్రాన్ని డిపో మేనేజర్ శ్రీ మద్దిలేటి నాయుడు గారికి అందజేశారు . ఆయన ఈ విషయమై స్పందిస్తూ మీ దగ్గర ఉన్న రెండు యూనియన్లు కలిసి చార్ట్ న తయారు చేసుకుని వచ్చినట్లయితే చార్ట్ వేస్తానని ప్రస్తావించారు. మీరు చార్ట్ వేస్తామని షెడ్యూల్ ను పకటించాలని ఉద్యోగులు కోరగా త్వరలోనే సీనియార్టీ లిస్టు ఇస్తూ షెడ్యూల్ను ప్రకటిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాధవరం వలి, నరసింహులు, నీలకంఠ, సురేష్ బాబు, శ్రీనివాసులు, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు1



: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా...ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్ళి క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం సూళ్లూరుపేట ఇరకం గ్రామం నందు ఎంఎల్ఏ నెలవెల విజయశ్రీ తో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల ను లబ్ధిదారుల వద్దకు వెళ్లి పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో సచివాలయ సిబ్బంది ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు. ఆగస్టు నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల ను 2,63,743 మంది ఫించన్ దారులకు సుమారు 113.15 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ లబ్బిదారులకు పెన్షన్ లను అందజేస్తూ పెన్షన్లు అందిస్తున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల ఒకటవ తేదీన మీ ఇంటి వద్ద కు వచ్చి పెన్షన్ల పంపిణీ చేస్తున్నారా అని లబ్ధిదారులను అడిగారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే తమ ఇంటి వద్దకు వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఫించన్లు తమకు ఆర్థికంగా భరోసా ఉందని కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్ డి ఓ కిరణ్మయి, డి ఆర్ డి ఎ పి డి శోభన్ బాబు, సచివాలయం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

# అర్హత కలిగి దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవాడికి ఇంటి స్థలాలు ఇవ్వాలి



కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఆగస్టు 1 శుక్రవారం

అర్హత కలిగి దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవాడికి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని లిభారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)
లిపట్టణ కార్యదర్శ జి.రంగన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి రాజీవ్ తెలిపారు.అనంతరం సిపిఐ కార్యాలయం జిల్లా మహాసభల గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూలదోసి స్వాతంత్ర భారత దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న ఎన్డీఏ ప్రభుత్వం నుండి దేశాన్ని కాపాడుకోవడానికి మరో స్వాతంత్ర చేయాల్సి వస్తుందని దీనికి ప్రజల సిద్ధంగా ఉండాలని వారు తెలిపారు. వందేళ్ళ కిందట దేశంలో బ్రిటీ సామ్రాజ్యం రాజమేలుతున్న సందర్భంలో వారికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ, జాతీయ కాంగ్రెస్ ఈ రెండు పార్టీలే ఉద్యమం చేసి స్వాతంత్రాన్ని తెచ్చి పెట్టాయని వారు గుర్తు చేశారు. దుర్మార్గానికి వ్యతిరేకంగా ఎంతోమంది మహనీయులు జైలు పాలు అయ్యారని గాంధీ నాయకత్వంలో జరిగిన పోరాటాలకు జాతీయ కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలో నాయకత్వం వహించాలని ఇలాంటి భారత దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగా ప్రజాస్వామ్యం లౌకిక కులాలు మతాలు సమన్వయంతో ముందుకు వెళ్తుంటే 11 ఏళ్ల కిందట అధికారంలోకి వచ్చిన మతోన్మాద బీజేపీ ప్రభుత్వం అంచలంచలుగా వ్యవస్థలన్నిటిని నిర్వీరం చేస్తుందని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని వారు తెలిపారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి పాలక ప్రభుత్వాలు కృషి చేయకుండా జిల్లాను విస్మరిస్తున్నారని ముఖ్యంగా కరువు కాటకాలు రైతాంగ ఆత్మహత్యలు వలసలు నిరంతరంగా పెట్టరేగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలోనే ఆగస్టు 9,10,11 తేదీలలో కర్నూలు లో జరిగే సిపిఐ 24వ జిల్లా మహాసభలను వేదిక చేసుకుని ఈ జిల్లా మహాసభల్లో ఈ జిల్లా సమగ్ర అభివృద్ధిపై చర్చించి భవిష్యత్ కరాచరణ రూపొందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ మహాసభలకు ప్రజానీకం పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బజారి, దాదావలి,కెసి జబ్బర్, తిమ్మ గురుడు,విజయేంద్ర, నరసింహారెడ్డి,కాజా, మల్లికార్జున గౌడ్, నరసింహులు, ఇస్మాయిల్, నాగేంద్ర,రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు

# మన బడి మన భ్యవిషత్తు కార్యక్రమంలో పెండింగ్లో తరగతి గదులను పూర్తి చేయాలి. సిపిఎం

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి
ఎమ్మిగనూరు ఆగస్టు 1 శుక్రవారం

లితరగతి గదులు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి సిపిఎంసిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు శుక్రవారం పాఠశాల సమస్యల పైన సిపిఎం పట్టణ కమిటీ నాయకులు రాముడు, సురేష్, కృష్ణ సిపిఎం పట్టణ కమిటీ సర్వే చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరుస్తామని వాటిని నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక సమస్యలు పాఠశాలలలో పరిష్కారం కాకుండా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆరోపించారు. లిఎంపీపీ స్కూల్ శివనగర్ ఆది ఆంధ్ర పాఠశాల







ఎంపీపీ స్కూల్ వివర్స్ కాలనీ జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ సోమనూరు రోడ్డు జడ్.పి.హెచ్.ఎస్ వివర్స్ కాలనీ హైస్కూలు జడ్పీహెచ్ఎస్ హైస్కూలు ఎమ్మెస్ నగర్ హై స్కూల్ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేశారు. మేజర్ ప్రాబ్లం తరగతి గదులు ప్రహారి గోడ ఆట స్థలం స్మార్ట్ టీవీకి కంప్యూటర్ ఆపరేటరులు ఆయాలు అటెండర్లు కొరత ఉంది సపరేట్గా వంట గదులు ఏర్పాటు చేయాలి పెండింగ్లో ఉన్న మధ్యాహ్న భోజనం పథకం బిల్లు వెంటనే విడుదల చేయాలి. ఎంపీపీ స్కూల్ లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి. సోగునూరు రోడ్డు ఉన్న హైస్కూల్ ప్రహరీ గోడ ఏర్పాటు గ్రౌండ్లో కరెంట్ తీగలు కిందకు వంగి ఉండడం వలన విద్యార్థులకు ప్రమాదకరంగా ఉన్నాయి. కరెంటు ఏఈ వెంటనే స్పందించి పరిష్కరించాలి. వివర్స్ కాలనీ హై స్కూల్ కు ఆట స్థలం కేటాయించాలి మనబడి మన భవిష్యత్ కార్యక్రమంలో పెండింగ్లో ఉన్న తరగతి గదలను పూర్తి చేయాలి. ఎమ్మెస్ నగర్ హై స్కూల్ మధ్యాహ్న భోజన పథకం కింద పెండింగ్లో బిల్లును విడుదల చేయాలి ప్రతి స్కూల్ కి స్మార్ట్ టీవీకి ఆపరేటరులును నియమించాలన్నారు.

పై సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేకపోతే విద్యార్థి తల్లిదండ్రులను అందర్నీ ఏకం చేసి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఉద్యమం చేపడతామని సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్ చేస్తుంది.



# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం- ఎమ్మెల్యే కోట్ల

బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి

కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,అన్నారు.మండలంలోని గుటుపపల్లె,హుస్సేనపురం ,రహిమాన్ పురం,నాగమలకుంట గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఏడాది పాలనలోప్రభుత్వం అందించిన పథకాలను ప్రజలకు వివరించారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.అనంతరం కొత్త పింఛన్ల పంపించేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి,సోమశేఖర్ రెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు పాల శేఖర్, పోలూరు శ్రీనివాస్ రెడ్డి,గ్రామాల నాయకులు ముల,వెంకటేశ్వర్ గౌడ్,మోహన్,భరత్ కుమార్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హారిక త్రిబుల్ ఐటీకి ఎంపిక

బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :



బేతంచర్ల పట్టణంలోని ధరణి టౌన్షిప్ లోఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి సి హారిక,త్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు అబ్రహం, తెలిపారు. ఒంగోలు క్యాంపస్ లో ఆమెకు సీటు వచ్చిందని తెలిపారు.2025 పదవ తరగతి పరీక్షల్లో568 మార్కులు సాధించిందన్నారు .ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన రెయిన్బో ఇంగ్లీష్ మీడియం యూపీ స్కూల్ ఎంఈఓ డి గోవిందు జి రఘునాథ నందవరం

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి




నందవరం ఆగస్టు 1 శుక్రవారం తనిఖీల్లో భాగంగా నందవరం మండలం లోని గ్రామ శివారులో ఉన్న రెయిన్బో ఇంగ్లీష్ మీడియం యూపీ స్కూల్ ను తనిఖీ చేసిన ఎంఈఓ డి గోవిందు జి రఘునాథ్ లు మండలంలో దాదాపుగా 8 ఇంగ్లీష్ మీడియం కార్పొరేట్ స్కూల్లో వసతుల గురించి అక్కడ అందిస్తున్న విద్యాబోధనలో రెయిన్బో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ప్రత్యేకించి తనిఖీ చేశారు ఈ సందర్భంగా విలేకరులతో ఎంఈఓ డి గోవిందు మాట్లాడుతూ తనిఖీల్లో భాగంగా రెయిన్బో స్కూల్ లో ఉన్నటువంటి వసతులను గమనించి తగినన్ని చర్యలు తీసుకుంటామన్నారు ముఖ్యంగా ఈ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు స్కూలుకు ఆనుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫర్ ను తొలగించి పిల్లలకు రాణి హాని లేకుండా చూడాలని పాఠశాల ప్రిన్సిపాల్ హెచ్చరించారు పిల్లలకు సరైన వసతులు కల్పించాలని ఇక్కడ విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఉపాధ్యాయునీలు విద్యాబోధనలో మార్పులు చేర్పులు సక్రమంగా చూసుకోవాలని అన్నారు ఈ పాఠశాల నందు సుమారు 420 మంది చదువుతుండగా బస్సు సౌకర్యం కూడా సక్రమంగా లేదని పేర్కొన్నారు కనీసం 5ఐదు బస్సులను విద్యార్థులకు కల్పించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో స్కూల్ కున్న అనుమతులను తొలగించి సీజ్ చేస్తామని అన్ని 25 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలన్నారు ఇకపోతే విద్యార్థుల నుండి అధిక డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్ప ఉన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 ఎంఈఓ 2 పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డిఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి




ఎమ్మిగనూరు ఆగస్టు 1 శుక్రవారం సబ్ డివిజనల్ లిడీఎస్పీగా ఎస్ భార్గవి గారు బుధవారం రోజున చార్జి తీసుకోవడం జరిగింది. అయితే నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం రోజున ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి లిడిఎస్పి ని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరి కోట బతుకమ్మ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ఉపాధ్యక్షులు అరిగిలి రవి మరియు హై కోర్ట్ అడ్వకేట్ కిరణ్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు డివిజన్ లో ఎస్సీ ఎస్టీల పైన భౌతిక దాడులు అట్రాసిటీ ఎక్కువగా జరుగుతూ ఉంది. కాబట్టి ఈ ప్రాంతంలో అట్రాసిటీ తగ్గించాలని గ్రామాల్లో ప్రజలను కలిసి ఎస్సి ఎస్టీల పైన భౌతిక దాడులు జరిపితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందో ఎలాంటి శిక్షలు పడతాయో లాంటి ఉదాహరణలు వివరించి వారిని చైతన్య పరచాలని వారు కోరారు.మరియు మహిళల పైన దాడులు అరికట్టాలి అని అలాగే మహిళలకు భద్రత కల్పించాలని గంజాయి నుండి పట్టణాన్ని విముక్తి కల్పించాలని మందుబాబులు ఆకతాయిల నుండి మహిళలకు పట్టణ ప్రజలకు రక్షణ కల్పించాలని డి.ఎస్.పి గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిడివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు పుట్టపాశం మారెప్ప మరియు యెమ్మిగనూరు టౌన్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్ మరియు కదిరి కోట జాన్, కార్తీక్, గోవిందమ్మలు పాల్గొన్నారు

# దివ్యాంగుల ప్రత్యేక అవసరాల గుర్తింపు సదస్సులను జయప్రదం చేయండి... పేర్లు నమోదు చేసుకోండి!




కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు

ఆగస్టు 1 శుక్రవారం స్థానిక పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో డిఈఎఫ్ కార్యాలయం రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ డిఈఎఫ్ వేదికగా ఈ నెల నుంచి ప్రతి గ్రామస్థాయి దగ్గర నుంచి మండల, పట్టణాల్లోని వార్డుల్లో దివ్యాంగుల ప్రత్యేక అవసరాల గుర్తింపు సదస్సులను నిర్వహించడం జరుగుతుందని దివ్యాంగుల సామాజిక సాధికారతలో భాగంగా దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించిన దివ్యాంగుల దరి చేరని యుడిఐడి కార్డులు, ఇంటి పట్టాలు, ఇంటి నిర్మాణం, పెన్షన్లు, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, చంక కర్రలు, పొదుపు సంఘాల నిర్వహణ, లోన్స్, అంత్యోదయ రేషన్ కార్డులు మొదలైన వాటికి సంబంధించిన అర్జీలను ఈ సదస్సులలో స్వీకరించడం జరుగుతుందని అలాగే 2016-వికలాంగుల హక్కుల చట్టానికి సంబంధించి అవగాహన కల్పించడం జరుగుతుందని కావున దివ్యాంగులందరూ ఈ ప్రత్యేక అవసరాల గుర్తింపు సదస్సులలో పాల్గొని వారికి అవసరమైన రిక్వైర్మెంట్స్ కోసం పేరు నమోదు చేయించుకుని ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో పాల్గొని ధరఖాస్తు చేసుకున్న దివ్యాంగుల సమస్యలను సంబంధిత అధికారిక ప్రజా ప్రతినిధుల, ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఇటు దివ్యాంగులకు, అటు పాలక పక్ష నేతలకు, ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఈ డిఈఎఫ్ వారధిగా వ్యవహరిస్తూ దివ్యాంగుల సంక్షేమాభివృద్ధి కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కావున ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున తరలి రావాలని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు వి నర్సింహులు, బి. చెన్నయ్య, పి. ఎర్రిస్వామి, ఎం. సురేష్, కేషన్న తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డిఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి

ఎమ్మిగనూరు ఆగస్టు 1 శుక్రవారం సబ్ డివిజనల్ లిడీఎస్పీగా ఎస్ భార్గవి గారు బుధవారం రోజున చార్జి తీసుకోవడం జరిగింది. అయితే నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం రోజున ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి లిడిఎస్పి ని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరి కోట బతుకమ్మ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ఉపాధ్యక్షులు అరిగిలి రవి మరియు హై కోర్ట్ అడ్వకేట్ కిరణ్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు డివిజన్ లో ఎస్సీ ఎస్టీల పైన భౌతిక దాడులు అట్రాసిటీ ఎక్కువగా జరుగుతూ ఉంది. కాబట్టి ఈ ప్రాంతంలో అట్రాసిటీ తగ్గించాలని గ్రామాల్లో ప్రజలను కలిసి ఎస్సి ఎస్టీల పైన భౌతిక దాడులు జరిపితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందో ఎలాంటి శిక్షలు పడతాయో లాంటి ఉదాహరణలు వివరించి వారిని చైతన్య పరచాలని వారు కోరారు.మరియు మహిళల పైన దాడులు అరికట్టాలి అని అలాగే మహిళలకు భద్రత కల్పించాలని గంజాయి నుండి పట్టణాన్ని విముక్తి కల్పించాలని మందుబాబులు ఆకతాయిల నుండి మహిళలకు పట్టణ ప్రజలకు రక్షణ కల్పించాలని డి.ఎస్.పి గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిడివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు పుట్టపాశం మారెప్ప మరియు యెమ్మిగనూరు టౌన్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్ మరియు కదిరి కోట జాన్, కార్తీక్, గోవిందమ్మలు పాల్గొన్నారు

# తొలి అడుగు కాదు...ఇదే చివరి అడుగు"

**చంద్రబాబు మోసాలకు ప్రజల తిరుగుబాటు జోరుగా వెల్లువెత్తింది.**
**పట్టణ పార్టీ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప గారి అధ్యక్షతన, 9వ వార్డు కౌన్సిలర్, రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి పి.రాజరత్నం, 10వ వార్డు కౌన్సిలర్ సుధాకర్**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఆగస్టు 1 శుక్రవారం**



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ" ప్రచారంలో భాగంగా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లో విప్పిచెప్పుతూ వైసీపీ నాయకులు ఉద్యమాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా 2025, ఆగస్టు 1వ తేదీన ఎమ్మిగనూరు పట్టణంలోని 9వ, 10వ వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు, పట్టణ పార్టీ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప గారి అధ్యక్షతన, 9వ వార్డు కౌన్సిలర్, రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి పి.రాజరత్నం మరియు 10వ వార్డు కౌన్సిలర్ సుధాకర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం 'సుపరిపాలన తొలి అడుగు' పేరిట మళ్లీ ప్రజలను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ ప్రజలు తక్కువ కాలంలోనే మోసాన్ని గుర్తించారని, ఇది వారి తొలి అడుగు కాదు %-% చంద్రబాబు రాజకీయ జీవితానికి చివరి అడుగేనని అన్నారు. గత ఏడాది కాలంగా అధికారంలో ఉన్నప్పటికీ ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రారంభించని కూటమి ప్రభుత్వం, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో అమలైన పథకాలను నిలిపివేసి ప్రజలను తీవ్రంగా దెబ్బతీసిందని మండిపడ్డారు. ప్రజల నడ్డి విరిచే విధంగా వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిన విధానం కూటమి మోసానికి నిదర్శనమని చెప్పారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో ప్రతి రైతుకు ఏటా రూ.13,500 పెట్టుబడి సాయం అందించిన రైతు భరోసా పథకాన్ని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవగా పేరు మార్చి అసలు విధేయతను ఖాళీ చేసినట్లుగా ప్రవర్తిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాల కొరత, ఎరువుల వ్యాపారాల్లో అవినీతి, పంటలకు గిట్టుబాటు ధరల కల్పన లేకపోవడం రైతులను అప్పుల్లోకి నెట్టేస్తోందని వాపోయారు. కేవలం రైతులే కాక, బెల్టుషాపుల దౌర్జన్యం, బలహీన వర్గాలపై కక్షసాధింపు చర్యలు, పోలీసు వ్యవస్థను కూడా ప్రభావితం చేసే విధంగా జరుగుతున్న పాలన ఇవన్నీ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యలని అన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పట్ల కక్షసాధింపు చర్యలుగా వారి పొలాలకు వెళ్లే రోడ్లు తొలగించడం, స్థానికంగా అభివృద్ధి పనులపై అడ్డు తిరుగుతున్న చర్యలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నాయని తెలిపారు. ఇలాంటి అక్రమ పాలనకు భిన్నంగా గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా సామాజిక న్యాయం కోసం అనేక చర్యలు తీసుకుందని, అందుకు నిదర్శనమే విజయవాడలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 125 అడుగుల అఖండ విగ్రహం అని నాయకులు స్పష్టంచేశారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో, 2023 డిసెంబర్ 19న విజయవాడలోని అంబేద్కర్ గారి విగ్రహాన్ని దేశంలోనే అతి పొడవైన అంబేద్కర్ శిల్పంగా రాష్ట్ర ప్రజలకు అంకితంగా సమర్పించారు. ఇది కేవలం విగ్రహం మాత్రమే కాదు... ఆత్మగౌరవం కోసం పోరాడిన బహుజన నాయకు స్ఫూర్తిని ప్రతినిధించే మహాసంస్కృత చిహ్నం. బిఈ విగ్రహం బ్రోంజ్ ధాతువుతో తయారవుతూ, అంబేద్కర్ గారి రాజ్యాంగ నిర్మాణ తాత్వికత, న్యాయసూత్రాలను, సమానత్వ పట్ల నిబద్ధతను సూచించేలా రూపొందించబడింది. ఆయన చేతిలో రాజ్యాంగ పుస్తకంతో నిలబడి ఉన్న శిల్పం %-% భారత ప్రజలకు న్యాయబద్ధ సమాజం ఎంత ముఖ్యమో నిరంతరం గుర్తుచేస్తూనే ఉంటుంది. 3 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ స్మారక కాంప్లెక్స్‌లో విద్యార్థులు, యువత, పౌరులు విజ్ఞానం పొందేలా డిజిటల్ గ్యాలరీలు, ఆడియో-విజువల్ డిస్ప్లేలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ విగ్రహాన్ని నిర్మించిన వైయస్ జగన్ గారి సంకల్పం, ఆయన సామాజిక న్యాయపట్ల గల నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తోంది. ఆయన ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు %-% హక్కులపై అవగాహన పెరిగేలా, అవకాశాలు అందేలా మార్గం సుగమమైందన్నారు. ముఖ్యంగా మహిళలు, యువత, విద్యార్థులకు ఇది ఓ స్ఫూర్తిదాయక క్షేత్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అంతేకాక, ఎమ్మిగనూరు పట్టణాభివృద్ధి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ వల్లే సాధ్యమైందని, ప్రస్తుతం ఇంకా 8 నెలలపాటు కౌన్సిల్ కొనసాగుతుందని నాయకులు తెలిపారు. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులకు ఆమోదం లభించి, వాటిలో మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ ద్వారా నిధులు విడుదలయ్యాయని వివరించారు. ప్రజలు కూడా చురుకుగా స్పందిస్తూ చంద్రబాబు గారి మోసాలను గట్టిగా ఖండించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణ మునిసిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహమ్మద్,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ,జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్,ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి జి.చిన్న,జిల్లా అంగన్వాడి విభాగ కార్యదర్శి సావిత్రమ్మ,పట్టణ బిసి సెల్ అధ్యక్షులు బోయ బజారి,పట్టణ మైనారిటీ విభాగ అధ్యక్షులు ముల్ల రసూల్,పట్టణ మహిళ అధ్యక్షురాలు లతారెడ్డి,పట్టణ డాక్టర్ విభాగ అధ్యక్షులు యూసూఫ్,పట్టణ ఉపాధ్యక్షులు బి.బజారి రెడ్డి,కోటకొండ నరసింహులు,పట్టణ కార్యదర్శిలు గురువ మా భాష,జేరుబండి రఘువీర,చాకలి నరేష్ , పట్టణ కార్యవర్గ సభ్యులు గుడికల్ అల్తాఫ్,రెండవ వార్డ్ ఇంచార్జ్ చంద్ర,31వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాసరెడ్డి,వార్డు నాయకులు టీకే గౌస్,బడే సాబ్,షరీఫ్,జి .వీరారెడ్డి, సోసియల్ మీడియా జిల్లా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్,సభ్యులు జశ్వంత్,వార్డు నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.బి

## గోనెగండ్ల మండలం చిన్న మరివీడు గ్రామానికి చెందిన కురువ విజయలక్ష్మికి బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం"

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఆగస్టు 01: గోనెగండ్ల మండలం పరిధిలోని చిన్న మరివీడు గ్రామానికి చెందిన కురువ విజయలక్ష్మి (వయస్సు 49) గుండె సంబంధిత వ్యాధితో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యులు ఆమెకు అత్యవసరంగా నాలుగు యూనిట్లు రక్తం అవసరమని తెలిపారు. కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్న సమయంలో, అదే గ్రామానికి చెందిన బుట్టా రేణుక యూత్ సభ్యులు ఫోటోగ్రాఫర్ రఫీ, రంగా, రవి, నాయుడు తక్షణమే స్పందించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బుట్టా ఫౌండేషన్ సభ్యులు నాగలదిన్నె భాష మాట్లాడుతూ "ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎవరు ఆపదలో ఉన్నా, మేము బుట్టా ఫౌండేషన్ తరఫున రాజకీయాలకు అతీతంగా స్పందిస్తాం. ప్రాణాపాయంలో ఉన్న వారికి రక్తదానం చేయడం మానవతా ధర్మంగా భావిస్తున్నాం" అని తెలిపారు.బి

## గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికై అస్సాం ముఖ్యమంత్రిని కలిసిన టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 01.**



ఐదెకరాల స్థలం కేటాయించడంతో పాటు ఆలయ నిర్మాణానికి అన్ని రకాల సహాయసహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి హామీగౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికై అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ హిమంత బిస్వా శర్మను టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. ఈ మేరకు స్పందించిన ముఖ్యమంత్రి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇస్తూ, తమ రాష్ట్ర రాజధానిలో స్వామి వారి అద్భుతమైన ఆలయం నిర్మించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తాము గౌహతిలో స్వామి వారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించవలసిందిగా కోరుతున్నట్టు చైర్మన్ వెల్లడించారు. ఈ సందర్భంగా గౌహతిలో స్వామి వారి ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర ప్రభుత్వానికి, టీటీడీ పాలకమండలికి అస్సాం సీఎం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత కామాఖ్య అమ్మవారి ఆలయ విశిష్టతను సీఎం వివరించారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించబడే ఈ అద్భుతమైన ఆలయం ద్వారా హిందూ మత ధర్మ పరిరక్షణ, హిందూ సాంప్రదాయం మరియు హిందూ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేయగలమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్వామి వారి ఆలయ నిర్మాణం ద్వారా ఈశాన్య భారత ప్రజలకు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిని త్వరగా తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో అఖిల భారత హిందూ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ జీవీఆర్ శాస్త్రి ( న్యూఢిల్లీ ) ప్రముఖ పాత్ర వహించారు.

## మన కూటమి ప్రభుత్వం కౌన్సిలర్స్ అయినటువంటి ఇస్సాక్ లిమా బిజెపి కౌన్సిలర్ దయాసాగర్ గారిని మా దగ్గర కూర్చోనీయద్దు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



. ఎమ్మిగనూరు ఆగస్టు 1 శుక్రవారం స్థానిక పట్టణంలో అధ్యక్ష అని చైర్మన్ గారికి కోరటం చాలా అవివేకమైన చర్య ఎందుకంటే కౌన్సిల్ సమావేశాలు ప్రజల సమస్యల గురించి మాట్లాడే సమయంలో మన కూటమి ప్రభుత్వం నికి అవమాన%శీ% కలిగే విధంగా వారు ప్రవర్తించినారు, అసెంబ్లీలో జరిగే ప్రతి కూటమి ప్రభుత్వ నిర్వహించే కార్యక్రమాలకి మా కో- కన్వీనర్ అయినా నేను (తొగట నరసింహులు) పాల్గొంటున్నారను .ఆ విషయం కూడా అందరికీ తెలుసు. కానీ నెల రోజుల కిందటే పార్టీలోకి వచ్చినటువంటి దయాసాగర్ గారిని ఈ విధంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదు. మనము కూటమిలో కలిసిమెలిసి అభివృద్ధి బాటలో నడవవలసిన సమయంలో ప్రతిపక్ష పార్టీ ఎదుటనే ఇలాగ ప్రవర్తించటం దీనివల్ల కూటమి ప్రభుత్వాన్ని అవమానపరచటమే ఆ విషయాన్నికొస్తే మా పార్టీ నాయకులు ఎవరైనా జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు కానీ మా పార్టీ పెద్దలను మీరు ఏనాడైనా కలిసారా ? అని తిరిగి మా దయాసాగర్ ప్రశ్నిస్తే మీకు కౌన్సిల్లో ఏ విధంగా ఉండేదో ఒక్కసారి ఆలోచన చేయండి. సభ మర్యాదను కాపాడుతూ ఎవర్ని కూడా అగౌరవ పరిచే విధంగా ఆయన ప్రవర్తించలేదు. మన పార్టీ పెద్దలు ఏ విధంగా కలిసిమెలిసి అభివృద్ధి బాటలో నడుస్తున్నారో మన కౌన్సిల్ సమావేశంలో కూడా మీరందరూ కలిసి ప్రతిపక్ష నేతల ను దీటుగా సమాధానాలు ఇస్తూ మనం చేసిన అభివృద్ధిని వివరించే విధంగా
ఉండాలే కానీ ఇలా అవివేకంగా మాట్లాడటం వల్ల మన కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది . ఇలాంటి ప్రవర్తన మానుకోవాలని కౌన్సిలర్ ఇసాక్
గారిని నేను కోరుచున్నాను. తొగట నరసింహులు (కో కన్వీనర్), కోరిశెట్టి జట్టప్ప (పట్టణ అధ్యక్షులు), చేనేత శివ పట్టణ (ప్రధాన కార్యదర్శి)భారతీయ జనతా పార్టీ ఎమ్మిగనూరు.

## ఎన్డీఏ ప్రభుత్వం హామీలన్నీ నెరవేరుస్తోంది: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 01**



పెన్షన్లు సమయానికి లబ్దిదారుల ఇంటికి వెళ్ళి అందిస్తున్న ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. స్పౌజ్ పెన్షన్ లను ఐదేళ్ళ తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు పునరిద్ధరించారని ఆయన చెప్పారు. రెండో డివిజన్ సచివాలయం ఒకటి పరిధిలో పెన్షన్లను ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శుక్రవారం ఉదయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతిలో 18 వేల 773 మందికి 8 కోట్ల 25 లక్షలా 7 వేల 500 ల రూపాయులు ప్రతి నెలా అందిస్తున్నట్లు చెప్పారు. 2019 మే నుంచి 2024 అక్టోబర్ వరకు నిలిచిపోయిన స్పౌజ్ పెన్షనలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు లబ్దిదారులకు అందించినట్లు ఆయన తెలిపారు. తిరుపతిలో 285 మందికి స్పౌజ్ పెన్షన్లు అందుకున్నారని ఆయన చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని ఆయన తెలిపారు. శనివారం అన్నదాత సుఖీభవ పథకం తొలివిడతగా పిఎం కిసాన్ తో కలిపి ఏడు వేల రూపాయలను రైతుల ఖాతాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జమ చేయనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే ఈనెల 15వ తేదీ ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనుందని ఆయన తెలిపారు. మహిళలకు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందించిందని ఆయన చెప్పారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి 15వేల రూపాయలు ఎన్డీఏ ప్రభుత్వం చెల్లించిందని ఆయన తెలిపారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా మెగా డిఎస్సీని నిర్వహించడంతో పాటు వివిధ శాఖల్లోని ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేస్తోందని ఆయన చెప్పారు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూపర్ సిక్స్ అమలుపై అసత్య ఆరోపణలు చేస్తోందని ఆయన విమర్శించారు. పెన్షన్ ను రెండు వేల నుంచి మూడు వేలు పెంచడానికి ఐదు ఏళ్ళు తీసుకున్న వైసిపి నాయకులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మన కార్పోరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, ఎస్సీ కార్పోరేషన్ డైరక్టర్ కుమారమ్మ, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డి.ఈ.రమణ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్**



కర్నూలు జిల్లాలో ఈనెల 9,10,11వ తేదీలలో జరిగే 24వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని తుగ్గలి మండలంలో సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ ఆధ్వర్యంలో మండల సిపిఐ నాయకులు వాల్ పోస్టర్లను శుక్రవారం రోజున విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నబి రసూల్ హాజరై భారత కమ్యూనిస్టు పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసం నిత్యం పోరాటం చేస్తుందని,అనేక ఉద్యమాలు చేపట్టి భూములు లేని నిరుపేదలకు భూములు పంచిన చరిత్ర అని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తుందని మండల కార్యదర్శి సుల్తాన్ పిలుపునిచ్చారు. మూడు రోజులపాటు జరిగే సిపిఐ 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ
కార్యక్రమానికి కామ్రేడ్ సోదరులందరూ పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు వెంకటేశ్వర్లు,వీరారెడ్డి,మద్దిలేటి, నరేంద్ర,వినోద్,టైలర్ పీరా మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## టిడిపిలో చేరిన సర్పంచ్ భర్త

**బేతంచర్ల :ఉత్తేజిత ప్రతినిధి**

బేతంచెర్ల మండల పరిధిలోని తవిసి కొండ, గ్రామంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి,భర్త వైఎస్సార్సీపీ నాయకుడు వెంకటేశ్వర రెడ్డి,డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,ఆధ్వర్యంలో టిడిపి కండువా కప్పుకొని తెలుగుదేశం పార్టీలో చేరారు. వెంకటేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ కోట్ల కుటుంబంతో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే,నాయకత్వాన్ని అనుసరిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ టీడీపీ నాయకుల సమక్షంలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ఆగస్టు ఒకటి**




సి.బెళగల్ గ్రామపంచాయతీ నందు శుక్రవారం కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ పింఛన్ తీసుకుంటున్న భర్త చనిపోతే వారు భార్యకు మరుసటి నెల నుంచి ఇచ్చే(స్పౌస్) కొత్త వితంతు పెన్షన్లను మండలానికి మొత్తం 88 పెన్షన్లు మంజూరయ్యాయని, సి.బెళగల్ గ్రామ సచివాలయాలకి సంబంధించి 20 పింఛన్లు శుక్రవారం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా (స్పౌస్)1,09,155 పెన్షన్లు మంజూరయ్యాయని వాటికి గాను రాష్ట్ర ప్రభుత్వం 2750 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా పింఛన్ల లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో కొత్త వితంతు పెన్షన్లు పొందాలంటే చాలా రోజులు పట్టేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కొత్త వితంతు పెన్షన్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేడీసీసీ బ్యాంకు విష్ణువర్ధన్ రెడ్డికి, కోడుమూరు సభ్యులు బొగ్గుల దస్తగిరి కి పెన్షన్ల లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, మండల కన్వీనర్ చంద్రశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ ఆర్.పౌలు, ఎంపిటిసి ఈరన్న గౌడ్, తెలుగుదేశం నాయకులు ధనుంజయ, పోలకల్ అమర్నాథ్, భీమన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమంలో :ఎమ్మెల్యే

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ ఆగస్టు 01:**




నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజా సమస్యలకు పరిష్కారం.! మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో పాల్గొని, పాములపాడు మండల పరిధిలో నుండి తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజల సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య .

## కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట- ఎమ్మెల్యే కోట్ల

**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



కూటం ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి,అన్నారు శుక్రవారం బేతంచర్ల మండలంలోని గుటుపల్లె,గ్రామంలో 80 శాతం సబ్సిడీతో రైతులకు 10 లక్షల విలువ చేసే డ్రోన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మహమ్మద్,అగ్రికల్చర్ అసిస్టెంట్ రైతులు తదితరులు పాల్గొన్నారు.




# మేడారానికి రైలు మార్గం..

తెలంగాణ: మేడారానికి రైలు మార్గం వేయాలని.. అది కూడా మణుగూరు నుంచి వేయాలని ఎంపీ ఈటెల రాజేందర్ కేంద్రానికి రిక్వెస్ట్ చేశారు. 15 ఏళ్ల నుంచి ఈ ప్రతిపాదన ఉందని.. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించి నిర్ణయం తీసుకోవాలని ఈటెల కోరారు. ఈ రైల్వే లైను అందుబాటులోకి వస్తే.. విజయవాడ, ఖమ్మం, కొత్తగూడం నుంచి వచ్చే వారికి ప్రయాణ సమయం, ఖర్చులు తగ్గే అవకాశం ఉందంటున్నారు.

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర.. తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి గాంచింది. రెండేళ్లకు ఒకసారి జరిగే వన దేవతల జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక.. పక్క రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. సుమారు కోటికి మందికి పైగా భక్తులు.. తల్లులను దర్శించుకుని.. మొక్కులు చెల్లించుకుంటారు. నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహిస్తారు. ఈ వేడుక కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ కూడా కేటాయిస్తుంది. ఈక్రమంలో తాజాగా పార్లమెంటు సమావేశంలో మేడారం జాతర గురించి కీలక అంశం చర్చకు వచ్చింది. మేడారానికి రైలు మార్గం మరోసారి తెర మీదకు వచ్చింది. ఆ వివరాలు..

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.. మేడారానికి రైలు మార్గం వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే ఈ ప్రతిపాదన ఇప్పటిది కాదు.. గత 15 ఏళ్ల నుంచి సాగుతుంది. భద్రాద్రి జిల్లా మణుగూరు నుంచి తాడ్వాయి(మేడారం) మీదుగా రాఘవపురం వరకు కొత్త రైల్వే లైను వేయాలని ఈటల రాజేందర్ కోరారు. బుధవారం నాడు పార్లమెంట్‌లో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ఆయన ప్రస్తావించారు. అలానే మేడారాన్ని జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని రిక్వెస్ట్ చేశారు.

మేడారానికి రైల్వే లైను ప్రతిపాదన గత 15 ఏళ్లుగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం గనుక దీనికి అనుమతిస్తే.. వరంగల్‌లో ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాల అభివృద్ధితో పాటుగా సింగరేణి నుంచి బొగ్గు, ఇతర అటవీ ఉత్పత్తులను రవాణా చేయడం సులభం అవుతుంది. దీనితో పాటుగా వరంగల్, కాజీపేట రైలు మార్గాలు సైతం మణుగూరుకు కలిసే అవకాశం ఉంది. పైగా ఈ రైల్వే లైను ప్రతిపాదన ఆమోదం పొందితే మణుగూరు నుంచి తాడ్వాయి వరకు ఇకో టూరిజం అభివృద్ధికి బాటలు పరిచినట్లు అవుతుంది. ఈ రైల్వే లైను అందుబాటులోకి వస్తే.. ఇతర రాష్ట్రాల నుంచి మేడారం జాతరకు వచ్చే భక్తులకు సమయం, ఖర్చులు తగ్గుతాయి. ఖమ్మం, కొత్తగూడెం, విజయవాడ నుంచి జాతరకు వచ్చే భక్తులు వరంగల్ నుంచి కాకుండా.. డైరెక్ట్‌గా మణగూరు నుంచి మేడారం వేళ్లే అవకాశం లభిస్తుంది. ఈ రైల్వే లైను కోసం కేంద్రం సర్వే జరపగా.. మూడు మార్గాలను ప్రతిపాదించారు. దీనిలో ఏదో ఒకదానికి కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉందంటున్నారు. ఈ రైల్వే లైన్‌కున్న ప్రధాన అడ్డంకి ఏదంటే.. అటవీ శాఖ నుంచి భూములు సేకరించడమే అంటున్నారు అధికారులు.

# నగరంలో నిషేధం..!

హైదరాబాద్: హైదరాబాద్ వాసులకు జీహెచ్‌ఎంసీ అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. ఈ నిర్ణయం గనక పటిష్టంగా అమలు చేస్తే ఇక భాగ్యనగరంలో ప్లాస్టిక్ కనుమరుగయ్యే అవకాశం ఉంది అంటున్నారు. ఇందుకోసం అధికారులు హైదరాబాద్‌లో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించేందుకు రెడీ అవుతున్నారు. ఇదే జరిగితే.. త్వరలోనే రాజధాని నగరంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం పూర్తిగా ఆగిపోనుంది. ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు గాను ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతుంది. దీనిలో భాగంగా భాగ్యనగరంలో త్వరలోనే 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను పూర్తిగా నిషేధించనున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో అతి త్వరలోనే ఈ కార్యక్రమం మొదలు కానుంది. గతంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరిగాయి. కానీ, అవి సరిగ్గా అమలు కాలేదు. ఇప్పుడు దీన్ని పటిష్టంగా అమలు చేయడం కోసం జీహెచ్‌ఎంసీ ఏకంగా కొత్త చట్టాన్ని తీసుకురావడానికి రెడీ అవుతోంది.

గతంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గాను.. రూ.5 వేల నుంచి రూ. లక్ష వరకు జరిమానా విధించేలా జీవోలు జారీ చేశారు. కానీ ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేయలేదు. ఈసారి మాత్రం నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని భావిస్తోన్న అధికారులు.. ఇందుకోసం జీహెచ్‌ఎంసీ చట్టాన్ని మార్చేందుకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే.. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తారు. దీని ద్వారా హైదరాబాద్ నగరాన్ని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు లేని నగరంగా మార్చాలని జీహెచ్‌ఎంసీ అధికారులు భావిస్తున్నారు. ప్లాస్టిక్ బ్యాన్ నిబంధనలను తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) వరకు అమలు చేయాలని యోచనలో ఉన్నారు. అయితే ముందుగా జీహెచ్‌ఎంసీ పరిధిలో.. ప్లాస్టిక్ బ్యాన్‌ను కఠినంగా అమలు చేయాలని భావిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడటం, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చట్టంలో మార్పులు చేయనున్నారు. అయితే కొన్ని ప్రత్యేక అవసరాలకు ఈ ప్లాస్టిక్ వినియోగ నిషేధం నుండి మినహాయింపులు ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎగుమతి కోసం ప్రత్యేక ప్లాస్టిక్ క్యారీబ్యాగ్స్ తయారు చేసేవారికి, పాలు, పాల ఉత్పత్తుల ప్యాకింగ్ కోసం వాడేది, సీల్డు చేసిన వస్తువుల ప్యాకేజీలు, నర్సరీల వంటి అవసరాలకు ప్లాస్టిక్ వినియోగాన్ని అనుమతించనున్నారు. హైదరాబాద్‌లో ప్లాస్టిక్ బ్యాన్ నిర్ణయం అమల్లోకి వస్తే నగరంలో చాలా సమస్యలు తగ్గుతాయని జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అభిప్రాయపడ్డారు. ప్రధానంగా నాలాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గి.. వరద సమస్యలు చాలా వరకు తగ్గుతాయని అంటున్నారు. అలానే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా మినహాయింపులు ఉంటాయని కమిషనర్ తెలిపారు.

# ఫ్యూచర్ సిటీలోకి గ్రామాలు.. విస్తరణ దిశగా అడుగులు..!

హైదరాబాద్: సమీపంలో ప్రతిపాదిత 'ఫ్యూచర్ సిటీ' విస్తరణపై చర్చలు జరుగుతున్నాయి. మహేశ్వరం, కందుకూరు మండలాల విలీనంపై ఎమ్మెల్యేలు మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు. ఫ్యూచర్ సిటీ ఒక ఆధునిక, సుస్థిర పట్టణ ప్రణాళిక అని, ఇది ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఫార్మాసిటీ భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని... త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటిపై తుది నిర్ణయం తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు.

హైదరాబాద్‌కు సమీపంలో ప్రణాళిక చేస్తున్న 'ఫ్యూచర్ సిటీ' పరిధిని విస్తరించే దిశగా కీలక చర్చలు జరుగుతున్నాయి. మహేశ్వరం మండలంతో పాటు కందుకూరు మండలంలోని మిగిలిన గ్రామాలను ఈ భారీ ప్రాజెక్టులో విలీనం చేయాలని తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండరెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్)లు మంత్రి శ్రీధర్ బాబు కు విజ్ఞప్తి చేశారు. మంత్రిని ఆయన నివాసంలో కలిసిన ఈ బృందం.. ప్రతిపాదన వివరాలను సమర్పించింది. దీనిపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుది నిర్ణయం తీసుకుంటారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## ఫ్యూచర్ సిటీ ప్రణాళిక..

హైదరాబాద్ 'ఫ్యూచర్ సిటీ' అనేది కేవలం ఒక గృహనిర్మాణ ప్రాజెక్టు కాదు.. ఇది భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన ఒక ఆధునిక, సుస్థిర పట్టణ అభివృద్ధి ప్రణాళిక. ఇందులో అధునాతన మౌలిక సదుపాయాలు, వాణిజ్య సముదాయాలు, విద్యా సంస్థలు, వైద్య సేవలు, పారిశ్రామిక జోన్లు, పర్యావరణ అనుకూల వాతావరణం వంటివి ఉంటాయి. ఈ ప్రాజెక్టు నగరం ఆర్థిక వృద్ధికి, ఉపాధి కల్పనకు గణనీయంగా దోహదపడుతుంది.

ప్రస్తుతం ఈ ఫ్యూచర్ సిటీ పరిధిని మరింత విస్తరించాలని ప్రతిపాదిస్తున్నారు. మహేశ్వరం, కందుకూరులోని గ్రామాలు హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డు కు సమీపంలో ఉండటం.. విశాలమైన భూమి లభ్యత, భవిష్యత్తులో నగర విస్తరణకు అవకాశం ఉండటం వంటివి ఈ ప్రతిపాదనకు ప్రధాన



కారణాలు. ఈ విలీనం జరిగితే, హైదరాబాద్ పరిసర ప్రాంతాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. కొత్త వ్యాపారాలు, పరిశ్రమలు ఆకర్షించబడతాయి, తద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

## ఫార్మాసిటీ భూముల సమస్యలు..

మరోవైపు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ఫార్మాసిటీ కోసం భూముల సేకరణ, దానితో ముడిపడిన సమస్యలు కూడా ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవ కలు, కోర్టు కేసులు, ఇతర తప్పిదాలకు పరిష్కార మార్గం చూపేందుకు రెండు, మూడు రోజుల్లో అత్యున్నత సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కేఎల్ఆర్ వెల్లడించారు. భూములు సేకరించి రైతులకు ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చక పోవడం తోనే కోర్టు కేసులు, ప్లాట్ల వివాదాలు తలెత్తాయని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లానని కేఎల్ఆర్ తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించడం, రైతులకు న్యాయం చేయడం ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యం. ఫార్మాసిటీ వివాదాలు పరిష్కారమైతే, ఫ్యూచర్ సిటీ, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు మరింత స్పష్టత లభిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకోగానే, ఫ్యూచర్ సిటీ పనులు వేగంగా చేపడతామని మంత్రి శ్రీధర్ బాబు భరోసా ఇచ్చారు. ఈ రకంగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంత భవిష్యత్ అభివృద్ధి దిశగా కీలక అడుగులు పడుతున్నాయనే చెప్పుకోవచ్చు.

# మందుబాబులకు గుడ్‌న్యూస్.. వచ్చే నెలలో నోటిఫికేషన్..!

తెలంగాణ: ప్రభుత్వం మైక్రోబ్రూవరీల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటివరకు హైదరాబాద్‌కే పరిమితమైన ఈ బ్రూవరీలు ఇకపై అన్ని మునిసిపల్ కార్పొరేషన్లకు విస్తరించనున్నాయి. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం వంటి నగరాల్లోనూ మైక్రోబ్రూవరీల ఏర్పాటుకు అనుమతులు లభించనున్నాయి. త్వరలో దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కానుంది. దీనివల్ల క్రాఫ్ట్‌బీర్ ప్రియులకు కొత్త రుచులు అందుబాటులోకి రావడంతో పాటు, ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుందని అంచనా. మందుబాబులకు గుడ్‌న్యూస్. ప్రభుత్వం మైక్రోబ్రూవరీల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటివరకు హైదరాబాద్‌కే పరిమితమైన ఈ బ్రూవరీలు ఇకపై రాష్ట్రంలోని అన్ని మునిసిపల్ కార్పొరేషన్లకు విస్తరించనున్నాయి. ఈ మేరకు నిబంధనల సవరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ముఖ్యంగా 2017 నుంచే వరంగల్ నుంచి దరఖాస్తులు వస్తుండటంతో.. ఇతర కార్పొరేషన్ల పరిధిలో మైక్రోబ్రూవరీలను అనుమతించాలని నిర్ణయించారు. ఆగస్టులో దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలున్నాయి.

సాధారణంగా పెద్ద వాణిజ్య బ్రూవరీల



మాదిరిగా కాకుండా, మైక్రోబ్రూవరీలలో చిన్న స్థాయిలో బీరు ఉత్పత్తి అవుతుంది. ఇవి తరచుగా కొత్త, ప్రత్యేకమైన రుచులతో 'క్రాఫ్ట్ బీర్'లను తయారు చేస్తాయి. ఈ బీర్‌ను అదే ప్రాంగణంలో లేదా స్థానికంగా విక్రయిస్తారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని 18 మైక్రోబ్రూవరీలు యువతకు, క్రాఫ్ట్‌బీర్ ప్రియులకు ప్రధాన వినోద కేంద్రాలుగా మారాయి.పండుగలు, ప్రత్యేక సీజన్ల కోసం సీజనల్ బ్రూస్‌లను తయారు చేస్తారు. కొన్ని చోట్ల బీరు తయారీ ప్రక్రియను దగ్గరగా చూసే అవకాశం కల్పిస్తారు.

తెలంగాణలో బీర్ల అమ్మకాలు ఇతర రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రల కంటే ఎక్కువగా ఉన్నాయి. పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని, మైక్రోబ్రూవరీల విస్తరణ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని ఎక్సైజ్ శాఖ అంచనా వేస్తోంది. ఇప్పటికే ఢిల్లీ, ముంబై, బెంగళూరులలో అధిక సంఖ్యలో మైక్రోబ్రూవరీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో కూడా వాటి సంఖ్యను పెంచడంపై ఎక్సైజ్ శాఖ దృష్టి సారించింది. జీహెచ్‌ఎంసీ పరిధిని దాటి ఔటర్ రింగ్ రోడ్డు లోపల వరకు అనుమతి ఇవ్వడం ద్వారా మరిన్ని బ్రూవరీలకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.

గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు, ఇకపై వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, రామగుండం, ఖమ్మం వంటి మున్సిపల్ కార్పొరేషన్లలో కూడా మైక్రోబ్రూవరీలను ఏర్పాటు చేసేందుకు అనుమతులు లభిస్తాయి. స్థానిక ఆసక్తిని బట్టి ఒక్కో కార్పొరేషన్‌లో ఒకటి కంటే ఎక్కువ బ్రూవరీలను ఏర్పాటు చేసుకోవచ్చు. త్వరలోనే ఈ విషయమై తుది నిర్ణయం తీసుకుని, కొత్త లైసెన్స్‌ల జారీకి మార్గదర్శకాలను రూపొందించే అవకాశం ఉంది. ఎక్సైజ్ శాఖ ఆగస్టులోనే దీనిపై నోటిఫికేషన్ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నిర్ణయంతో మందుబాబులకు కావాల్సిన బీర్లు దొరకటంతో పాటు ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుందని అంచనా.

# మహిళలకు రూ.2,500..! పోస్టాఫీస్ ఎదుట మహిళలు..

వికారాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. మహాలక్ష్మి



పథకంలో భాగంగా వీటిని మహిళలకు అందజేస్తారు. అయితే సర్పంచ్ ఎన్నికల కంటే ముందే మహిళల అకౌంట్లోకి డబ్బులు జమ అవుతాయనే ప్రచారం నడుస్తోంది. అయితే బ్యాంక్ అకౌంట్‌తో సంబంధం లేకుండా.. నేరుగా పోస్టాఫీస్ ఖాతాల్లో ఈ డబ్బులు జమ చేస్తారనే పుకార్లు రావడంతో వికారాబా ద్‌లో మహిళలకు పోస్టాఫీస్ ఎదుట బారులు తీరారు.

## పోస్టాఫీస్‌ఎదుట క్యూ కట్టిన మహిళలు

వికారాబాద్ జిల్లాలోని పరిగిలో ఓ సంఘటన చోటు చేసుకుంది. ప్రభుత్వం నుండి మహిళలకు నెలకు రూ.2,500 లభిస్తుందని అందిన పుకార్లతో.. పెద్ద సంఖ్యలో మహిళలు పోస్ట్ ఆఫీస్ ముందు బారులు తీరారు. ఈ వార్త ఎక్కడి నుండి వచ్చిందో స్పష్టంగా తెలియకపోయినా.. ఒకరి నుండి ఒకరికి సమాచారం వ్యాపించడంతో వేలాది మంది మహిళలు పోస్ట్ ఆఫీస్ వద్దకు చేరుకున్నారు. ఇది అధికారులను కూడా ఆశ్చర్యానికి గురిచేసింది.

## పుకారు గుట్టు రట్టు..

పోస్ట్ ఆఫీస్‌కు వచ్చిన మహిళల రద్దీని చూసి పోస్ట్ ఆఫీస్ మేనేజర్ ఆశ్చర్యపోయారు. తమకు అలాంటి ఎలాంటి సమాచారం అందలేదని.. అసలు ఈ విషయం మీకు ఎవరు చెప్పారని ఆయన మహిళలను ప్రశ్నించారు. దీనికి బదులుగా.. 'ఒకరి నుంచి మరొకరికి సమాచారం వచ్చిందని, అందుకే తాము వచ్చామని' మహిళలు సమాధానం ఇచ్చారు.

## గతంలో కూడా ఇలాంటి ఘటనలు..

గతంలో వరంగల్ జిల్లాలో కూడా ఇలాంటిదే ఒక పుకారు వ్యాపించి, వందలాది మంది మహిళలు పోస్ట్ ఆఫీస్ వద్ద గుమిగూడారు. ప్రభుత్వం ఏదో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని, దానికింద డబ్బులు పంపిణీ చేస్తున్నారని అప్పట్లో వార్తలు వ్యాపించాయి. చాలావరకు సోషల్ మీడియాలో.. ముఖ్యంగా వాట్సాప్ గ్రూపులలో ఇలాంటి సమాచారం వేగంగా వ్యాపిస్తుంది. విశ్వసనీయత లేని సందేశాలు, షేర్‌లు, ఫార్వార్డ్‌లు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన లోపం..

ఈ సంఘటనలు ప్రజలలో.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పథకాలపై సరైన అవగాహన లేకపోవడాన్ని స్పష్టం చేస్తాయి. ఏదైనా కొత్త పథకం వచ్చినప్పుడు, దాని అమలు ప్రక్రియ, అర్హతలు, దరఖాస్తు విధానం వంటి వివరాలను ప్రభుత్వం పత్రికా ప్రకటనల ద్వారా.. అధికారిక వెబ్‌సైట్‌ల ద్వారా, మీడియా ద్వారా స్పష్టంగా తెలియజేస్తుంది. అయితే.. ఈ సమాచారం అందరికీ చేరకపోవడం, ప్రజలు అనధికారిక వర్గాల నుంచి వచ్చే సమాచారాన్ని సులభంగా నమ్మడం వంటివి ఇలాంటి గందరగోళాలకు దారితీస్తాయి. వీటిపై జాగ్రత్తగా ఉండాలని అధికారులు ప్రజలను హెచ్చరిస్తున్నారు.

# ఆ కార్మికులకు కూడా ఇందిరమ్మ ఇళ్లు..

తెలంగాణ: పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు ఇళ్లు మంజూరు చేయిస్తానని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కేటాయింపులో వీరికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరతానని ఆయన పేర్కొన్నారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ప్రారంభించిన మంత్రి, ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించారు.

తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతిటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. తొలి విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో 3,500 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం అవన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. ఇదిలా ఉంటే మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని తెలిపారు.

జాతీయ వెట్టి చాకిరీ విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో బుధవారం రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి వివేక్ వెంకట స్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. అలానే వెట్టి చాకిరి,



అక్రమ రవాణా సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 8069 434343ను మంత్రి వివేక్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం.. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు.. ప్రతి సంవత్సరం 3,500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తుంది. వీటిల్లో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరతాను అని చెప్పుకొచ్చారు. అలానే కార్మికులు వారి ఇండ్ల జాబితా ఇస్తే, ఆయా జిల్లాల్లోని ఎమ్మెల్యేలతో మాట్లాడి వారందరికి ఇళ్లు వచ్చేలా చూస్తానని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు. వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వారికి తప్పకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా చేస్తానని తెలిపారు. సొంత ఇల్లు ఉంటే పని చేసుకునే ధైర్యం వస్తుందన్నారు.

అలానే వెట్టి చాకిరి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని మంత్రి వివేక్ వెంకటస్వామి అభిప్రాయపడ్డారు. వెట్టి చాకిరి విముక్తి కార్మికులంతా ఒక సమావేశం ఏర్పాటు చేస్తే.. తాను సీఎంను ఆ సభకు ఆహ్వానిస్తానని చెప్పారు. వెట్టి చాకిరి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తేనే.. రెవెన్యూ సహా ఇతర శాఖల అధికారులకి దీనిపై అవగాహన వస్తుందని.. అప్పుడు వారు సమస్యలను త్వరగా పరిష్కరిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ఈ సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు.

మన సమాజంలో కొన్ని దశాబ్దాల క్రితమే వెట్టి చాకిరిని నిషేధించినా.. ఇప్పటికీ కొనసాగడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఇక నుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ఈసందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రకటించారు.

# 13 ఏళ్ల బాలికకు 40 ఏళ్ల వ్యక్తితో పెళ్లి..

రంగారెడ్డి: జిల్లా నందిగామలో దారుణం చోటు చేసుకుంది. పేదరికం కారణంగా 13 ఏళ్ల బాలికకు ఆమె తల్లి 40 ఏళ్ల వ్యక్తికి ఇచ్చి బలవంతంగా పెళ్లి చేసింది. అయితే చదువుకోవాలనే ఆశతో ఆ బాలిక ధైర్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించింది. పోలీసులు వెంటనే స్పందించి బాలిక తల్లి, వరుడు, మధ్యవర్తి, పూజారిపై బాల్య వివాహాల నియంత్రణ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రస్తుతం బాలికను రెస్క్యూ హోమ్‌కు తరలించారు.

ఆటపాటలతో, అల్లరితో గడిచిపోవాల్సిన వయసు. పుస్తకాల ప్రపంచంలో విహరిస్తూ.. ఉజ్వల భవిష్యత్తు కోసం కలలు కనాల్సిన సమయం. కానీ పేదరికం ఆ పసి జీవితాన్ని నరక కూపంలోకి నెట్టేసింది. ఒక తల్లి తన పేదరికాన్ని గెలిపించుకోవాలని.. 13 ఏళ్ల కూతురి కలను చెరిపేసి 40 ఏళ్ల



వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేసింది. అయితే చదువుకోవాలన్న బలమైన ఆకాంక్షే ఆ బాలికకు ధైర్యం ఇచ్చి తన జీవితాన్ని తనే మార్చుకునేలా చేసింది. తన జీవితంపై పెత్తనం చెలాయించేందుకు ప్రయత్నించిన వారందరినీ ఎదిరించి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించింది. తల్లి బలవంతాన్ని, సమాజ కట్టుబాట్లను ధైర్యంగా ఎదిరించి తన చదువుకై పోరాటం చేసి నరకం నుంచి బయటపడింది.

రంగారెడ్డి జిల్లా నందిగామకు చెందిన ఒక మహిళకు భర్త చనిపోవడంతో కూలీ పనులు చేసుకుంటూ తన ఇద్దరు పిల్లలను పోషించుకుంటోంది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా.. ఆమె తన 8వ తరగతి చదువుతున్న 13 ఏళ్ల కుమార్తెకు పెళ్లి చేయాలని నిశ్చయించుకుంది. ఈ క్రమంలో ఓ మధ్యవర్తి సాయంతో 40 ఏళ్ల వ్యక్తికి ఆస్తి ఉందని చెప్పి బాలికతో పెళ్లిని కుదిర్చారు. మే 28న బాలిక ఇష్టానికి వ్యతిరేకంగా ఓ దేవాలయంలో బలవంతంగా బాల్య వివాహం జరిపించారు.అయితే తనకు పెళ్లి ఇష్టం లేదని, చదువుకోవాలని ఉందని ఆ బాలిక తన మనసులో బాధను స్నేహితులకు చెప్పుకుంది. ధైర్యం చేసి తన పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించి మొత్తం విషయాన్ని వివరించింది.

బాలిక ఆవేదనను విన్న ప్రధానోపాధ్యాయుడు వెంటనే ఆమెను నందిగామ తహసీల్దార్ వద్దకు తీసుకెళ్లారు. తహసీల్దార్ సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. బాలిక ఫిర్యాదు ఆధారంగా.. పోలీసులు ఆమె తల్లి, బాలికను పెళ్లి చేసుకున్న చేవెళ్ల మండలం కందవాడకు చెందిన శ్రీనివాస్ గౌడ్, పెళ్లి కుదిర్చిన మధ్యవర్తి, వివాహం జరిపిన పూజారిపై బాల్య వివాహాల నియంత్రణ చట్టం 2006 కింద కేసు నమోదు చేశారు. అనంతరం బాలికను రక్షించి రెస్క్యూ హోమ్‌కు తరలించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాలికను పెళ్లి చేసుకున్న శ్రీనివాస్ గౌడ్‌పై స్థానికులు మండిపడుతున్నారు. కూతురి వయస్సున్న అమ్మాయిని ఎలా పెళ్లి చేసుకున్నాడని ఫైరవుతున్నాయి. అతడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

# జస్ట్ 10 నిమిషాల్లో చేతికి ఉచితంగా

**ఆంధ్రప్రదేశ్:** ప్రభుత్వం సీనియర్ సిటిజన్లకు సంబంధించి మరో కీలక నిర్ణయం తీసుకుంది. వారికి జారీ చేస్తున్న సీనియర్ సిటిజన్ కార్డులకు సంబంధించి ఫీజు మినహాయించారు. ఇకపై ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు.. ఉచితంగానే కార్డుల్ని జారీ చేస్తారు. సీనియర్ సిటిజన్లు ఈ విషయాన్ని గమనించి కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. ఇప్పటికే పలువురు ఈ కార్డుల్ని తీసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీలో సీనియర్ సిటిజన్లకు తీపికబురు చెప్పింది. గ్రామ వార్డు సచివాలయాలలో దరఖాస్తు చేస్తున్న సీనియర్ సిటిజన్ కార్డు సర్వీసుకు దరఖాస్తు ఫీజును ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఇప్పుడు ఎటువంటి దరఖాస్తు ఫీజు చెల్లించకుండానే ఉచితంగా సర్వీసును ప్రజలు పొందవచ్చు. గతంలో సీనియర్ సిటిజన్ కార్డు కోసం రూ.40 చెల్లించాల్సి ఉండేదని చెబుతున్నారు.. కానీ ఇకపై ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. 60 ఏళ్లు నిండిన వారికి సీనియర్ సిటిజన్ కార్డును డిజిటల్‌గా ఇస్తోంది. ఈ కార్డుతో ప్రభుత్వ, ప్రైవేటు సేవలు పొందడం సులువు అవుతుంది.



గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ సేవ అందుబాటులో ఉంటుంది. మీసేవా కేంద్రాలు, ఇంటర్నెట్ సెంటర్ల ద్వారా కూడా పొందవచ్చు. అవగాహన ఉన్నవారు మొబైల్ ఫోన్ ద్వారా కూడా అప్లై చేసుకోవచ్చు. వయసు ధృవీకరణ లేదా ఏదైనా ఆధార్ కార్డు లేదా గుర్తింపు కార్డు, అడ్రస్ ప్రూఫ్, ఫోటో, బ్లడ్ గ్రూప్, ఎమర్జెన్సీలో సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు, బ్యాంక్ అకౌంట్‌తో పాటూ అవసరమైన పత్రాలు సమర్పించాలి. ఈ సీనియర్ సిటిజన్ కార్డుల్ని 60 ఏళ్లు దాటిన పురుషులు, 58 ఏళ్లు దాటిన మహిళలకు ఇస్తారు.. ఈ సీనియర్ సిటిజన్ కార్డు దేశవ్యాప్తంగా ఉపయోగపడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.. జిల్లా దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకుల కార్యాలయంలో కూడా ఇస్తారు.

ఈ సీనియర్ సిటిజన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న రోజే పది, 15 నిమిషాల్లో ఇస్తారు. సీనియర్ సిటిజన్ కార్డుతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.. ఈ కార్డుతో సీనియర్ సిటిజన్లకు ఆర్టీసీ బస్సు టికెట్‌లో 25 శాతం రాయితీ లభిస్తుంది. అలాగే దూరం వెళ్లే బస్సులు కాకుండా ప్రతి ఆర్టీసీ బస్సులో రెండు సీట్లు సీనియర్ సిటిజన్లకు రిజర్వ్ చేస్తారు. రైల్వే స్టేషన్లలో వీరికి ప్రత్యేకంగా కౌంటర్లు.. వీల్‌చైర్ల సదుపాయం, లోయర్ బెర్త్‌ల కేటాయింపులో ప్రాధాన్యత, రైలులలో ఒక్కో స్లీపర్ కోచ్‌లో ఆరు బెర్త్‌లు, థర్డ్ ఏసీలో నాలుగు బెర్త్‌లు, సెకండ్ ఏసీలో మూడు బెర్త్‌లు సీనియర్ సిటిజన్‌లకు (ఎవరు ముందుగా రిజర్వేషన్ చేసుకుంటే వారికి) కేటాయిస్తారు. సీనియర్ సిటిజన్ కార్డులు ఉన్న వారికి కొత్త పాస్‌పోర్టు కోసం స్లాట్ బుక్ చేసుకుంటే ఫీజులో 10 శాతం తగ్గింపు ఉంది. అలాగే వీరికి సంబంధించిన కేసుల విచారణకు కోర్టుల్లో ప్రాధాన్యం ఇస్తారు. ఈ కేసులకు పిటిషనర్లు కోరితే ప్రత్యేకంగా విచారణ తేదీలు కేటాయిస్తారు. బ్యాంకుల్లో కూడా వీరికి ప్రత్యేకంగా క్యూ లైన్ కౌంటర్ ఉంటుంది.. సర్వీసుల్లో ప్రాధాన్యం కల్పిస్తారు. 60–79 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారికి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అదనంగా 0.5 శాతం వడ్డీ రేటు లభిస్తుంది. అదే 80 ఏళు పైబడిన వారికి అయితే 1% వడ్డీ రేటు లభిస్తుంది. వీటితో పాటు మరికొన్ని ఉపయోగాలు కూడా ఉన్నాయి. బ్యాంకుల్లో అడిగితే ఆ వివరాలు చెబుతారు. అలాగే సీనియర్ సిటిజన్ కార్డులు ఉన్నవారికి ఆదాయ పన్ను విషయంలోనూ మినహాయింపులు ఉన్నాయి.

## హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరంలేదు

**ఆంధ్రప్రదేశ్:** గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని హజ్ యాత్ర ఎంబార్కేషన్ పాయింట్‌గా గుర్తించింది. దీని ద్వారా యాత్రికులకు ప్రయాణ ఖర్చు, సమయం ఆదా అవుతాయని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఇకపై రాష్ట్రం నుంచే హజ్ యాత్ర ప్రారంభించవచ్చు.

గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని హజ్ ఎంబార్కేషన్ పాయింట్‌గా ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఎంబార్కేషన్ పాయింట్లు కలిగిన 17 ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు ఉంటే.. వీటిలో విజయవాడ విమానాశ్రయం కూడా ఉంది. ఈ నిర్ణయంతో హజ్ యాత్రకు వెళ్ళే ముస్లింలకు డబ్బు, సమయం ఆదా అవుతుందని చెబుతున్నారు. ఈ మేరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ సీఎం చంద్రబాబు, మంత్రి ఫరూక్, హజ్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటు చేసినందుకు ఆనందరం వ్యక్తం చేశారు. హజ్ యాత్ర చేసేవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. 'గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎంబార్కేషన్ పాయింట్‌ను పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాసిన లేఖకు స్పందిస్తూ.. కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ విజయవాడను హజ్ ఎంబార్కేషన్ పాయింట్‌గా ప్రకటిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. విజయవాడను తిరిగి ఎంబార్కేషన్ పాయింట్‌గా చేర్చడం ముస్లిం యాత్రికులకు పెద్ద ఊరట. ముస్లిం సోదరులు ఇకపై హజ్ యాత్ర కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. మన రాష్ట్రం నుంచే హజ్ యాత్ర ప్రారంభించవచ్చు'. ఈ నిర్ణయంతో మన రాష్ట్రంలోని యాత్రికులకు ప్రయాణ శ్రమ తగ్గుతుంది. భవిష్యత్తులో విజయవాడ హజ్ ఎంబార్కేషన్ పాయింట్ వద్ద మరిన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా కృషి చేస్తారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునరుద్ధరణకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ ఎం డీ ఫరూక్ కు, ముఖ్యంగా కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు' అంటూ ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఎయిర్‌పోర్ట్‌లలో ఈ హజ్ ఎంబార్కేషన్ పాయింట్ ఉంటుంది.. ఈ పాయిం ట్లను కొన్ని విమానాశ్రయాలకు మాత్రమే ఈ అవకాశం ఉంది. ఈ ఎంబా ర్క్ పాయింట్ల దగ్గర హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు అవసరమైన అన్ని లాంఛనాలు (వీసా, పాస్‌పోర్ట్, బ్యాగేజ్, సెక్యూరిటీ వంటి తనిఖీలు) పూర్తి చేస్తారు. హజ్ యాత్రికులకు అవసరమైన సౌకర్యాలు కూడా కల్పిస్తారు. ఎంబార్కేషన్ పాయింట్ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలు వారి ప్రయాణాన్ని ప్రారంభించడానికి కేటాయించిన ఎయిర్‌పోర్ట్ టెర్మినల్.



## టీడీపీ ఎమ్మెల్యేతో ఫోటో వైరల్ కావడంతో

**ఆంధ్రప్రదేశ్:** ప్రముఖ టాలీవుడ్ కమెడియన్ రోలర్ రఘు వివాదంలో చిక్కుకున్నారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో జరిగిన నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరుకావడం దుమారం రేపింది. టీడీపీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో కలిసి ఆయన వేదికపై కనిపించడంతో పలువురు విమర్శలు చేస్తున్నారు. రఘు అధికారిక కార్యక్రమానికి ఎలా హాజరయ్యారనే ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. గతంలో రఘు టీడీపీ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే. టాలీవుడ్ కమెడియన్ రఘు వివాదంలో చిక్కుకున్నారు.. ఆయన ఒక ప్రభుత్వ కార్యాలయంలో జరిగిన అధికారిక కార్యక్రమానికి హాజరుకావడం చర్చనీయాంశమైంది. తెలుగు సినిమా ఇండస్ట్రీకి చెందిన నటుడు రోలర్ రఘు శ్రీసత్యసాయి జిల్లా మడకశిర వెళ్లారు.. అక్కడ స్థానిక టీడీపీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజును కలిశారు. ఇద్దరు కలిసి స్థానికంగా పర్యటించారు.. అనంతరం జరిగిన మడకశిర మడకశిర నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు హాజరయ్యారు. అయితే ఆయన తన వెంట రోలర్ రఘును కూడా సమావేశానికి తీసుకెళ్లారు.

అక్కడ మడకశిర నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో వేదికపై ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, అధికారులతో పాటూ సినీ నటుడు రోలర్ రఘు కూడా కూర్చున్నారు. ఈ సమావేశానికి పాలకవర్గ సభ్యులు, ఎక్స్ అఫిషియో సభ్యులు మాత్రమే అర్హులు.. కానీ బయట నుంచి వచ్చిన రోల్ రఘు అధికారిక కార్యక్రమానికి వెళ్లడం, ఏకంగా వేదికపై కూర్చోవడం చర్చనీయాంశమైంది. అయితే రోలర్ రఘుకు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు పరిచయాలు ఉన్నాయట.. అందుకే ఆయన మడకశిరకు వచ్చినట్లు తెలుస్తోంది. రోలర్ రఘు 2024 ఎన్నికల్లో టీడీపీ తరపున ప్రచారం కూడా చేశారు.. పలు నియోజకవర్గాల్లో అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. విజయవాడ, అనంతపురంతో పాటుగా పలుచోట్ల మీరో నారా రోహిత్‌తో కలిసి పలుచోట్లు ప్రచారం నిర్వహించారు.

మడకశిర నగర పంచాయతీ పీఠాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. మడకశిర మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైస్ ఛైర్మన్ రామచంద్రా రెడ్డిపై టీడీపీ అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మే 17న ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక నిర్వహించగా.. మొత్తం 20 మంది కౌన్సిలర్లలో 16మంది కౌన్సిర్లు హాజరయ్యారు. 15వ వార్డు టీడీపీ కౌన్సిలర్ కె.నరసింహరాజును ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా.. అలాగే నాలుగు వార్డు టీడీపీ కౌన్సిలర్ ప్రభావతిని వైస్ ఛైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.. అనంతరం వీరిద్దరు ప్రమాణం చేశారు. కొత్త మున్సిపల్ ఛైర్మన్ నరసింహరాజు భార్య రాధ 2018లో మున్సిపల్ ఛైర్ పర్సన్‌గా పనిచేశారు.. మరోసారి ఆ కుటుంబానికి పదవి దక్కింది.

## మహిళలకు ఉచిత బస్సు.. టికెట్ ఎలా ఉందో చూశారా!




**ఆంధ్రప్రదేశ్:** ప్రభుత్వం మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని ఆగస్టు 15 నుండి ప్రారంభించనుంది. 'స్త్రీ శక్తి' పేరుతో ఈ పథకం అమలు కానుంది. ఉచిత ప్రయాణానికి సంబంధించిన జీరో టికెట్ ఫోటో వైరల్ అవుతోంది. ఆధార్, ఓటరు కార్డు చూపి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. మరిన్ని వివరాలు త్వరలో తెలుస్తాయి. ఈ పథకం మహిళా సాధికారతకు ఒక గొప్ప ముందడుగు కానుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే పథకాన్ని ఆగస్టు 15 రోజు ప్రారంభించనున్న సంగతి తెలిసిందే. స్త్రీ శక్తి పేరుతో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి ముద్రించిన జీరో టికెట్ ఫోటో వైరల్ అవుతోంది. ఆ టికెట్‌పై పైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పేరుతో పాటుగా డిపో పేరు, స్త్రీశక్తి, ప్రయాణించే రూట్ వంటి అంశాల్ని ప్రింట్ చేశారు. ఆ రూట్‌లో మొత్తం టికెట్ ధర, ప్రభుత్వ రాయితీ చెల్లించవలసింది రూ.0.00గా ముద్రించారు. ఈ టికెట్‌ను పరిశీలించిన తర్వాత ఉచిత బస్సు పథకానికి స్త్రీ శక్తిగా పేరు పెట్టారనే చర్చ జరుగుతోంది.

రాష్ట్రంలోని మహిళలు ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఆధార్, ఓటరు లేదా పాన్ కార్డు చూపించి ప్రయాణం చేయొచ్చు. కొత్త బస్సులు వచ్చే వరకు పాత బస్సులనే ఉచిత ప్రయాణానికి ఉపయోగిస్తారు. బస్సుల టైమింగ్స్, సిబ్బంది డ్యూటీ సమయాల్లో మార్పులు ఉండవు. ఈ పథకం ద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయొచ్చు.. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు.. త్వరలో దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయి.

ఏపీకి కొత్తగా 1,050 బస్సులు రానున్నాయి.. ప్రతి ఏటా కొత్త ఎలక్ట్రికల్ బస్సులు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు. మహిళల ఉచిత ప్రయాణ పథకం కోసం అన్ని బస్‌స్టేషన్లలో ఏర్పాట్లు చేశారు. బస్‌స్టేషన్లలో మరుగుదొడ్లు, తాగునీటి వసతులు ఏర్పాటు చేశారు. త్వరలో జరిగే కేబినెట్ సమావేశం తర్వాత ఈ పథకం యొక్క విధివిధానాలపై పూర్తి స్పష్టత వస్తుంది. కొద్దిరోజులుగా రవాణాశాఖ మంత్రి, ఆర్టీసీ ఛైర్మన్, ఆర్టీసీ ఎండీలు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. ఉచిత బస్సు పథకంపై సమీక్షలు నిర్వహిస్తూ.. అవసరమైన ఏర్పాట్లపై ఆరా తీస్తున్నారు. ఆగస్టు 15 నుంచి ఈ పథకం ప్రారంభం కానుండటంతో ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు.. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## బంగారు డాలర్ల కేసు.. అధికారులకు ఊరట..



**తిరుమల:** టీటీడీలో బంగారు డాలర్ల మాయం కేసులో ఊహించని మలుపు! 2006లో చోటుచేసుకున్న ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న 15 మంది అధికారులపై చర్యలను ప్రభుత్వం నిలిపివేసింది. విచారణలో అభియోగాలు రుజువు కాకపోవడంతో దేవాదాయ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఇంతకీ ఆ డాలర్లు ఏమయ్యాయి? అధికారులకు ఊరట ఎలా దక్కింది? ఈ కేసులో డాలర్ శేషాద్రి పాత్ర ఏమిటి? అసలు నిజాలు వెలుగులోకి వస్తాయా?

టీటీడీలో బంగారు డాలర్ల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న 15 మంది అధికారులపై తదుపరి చర్యలను ప్రభుత్వం నిలిపివేసింది. 2006లో 5 గ్రాముల బరువున్న 300 బంగారు నాణేలు (డాలర్లు) దుర్వినియోగం అయ్యాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణ జరిపిన టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి 2008లో నివేదిక సమర్పించారు. ఈ నివేదికలో రూ.15.40 లక్షల విలువైన డాలర్ల దుర్వినియోగానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు.. ఆ తర్వాత సంబంధిత అధికారులపై అభియోగాలు నమోదు చేశారు. ప్రభుత్వం కేసును సీబీసీఐడీకి అప్పగించింది.. వారు కూడా దర్యాప్తు చేసి నివేదికను సమర్పించారు.

సంబంధిత టీటీడీ ఉద్యోగులు, అధికారులపై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది. ఈ బాధ్యతను కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించింది. మొదట ఈ కేసును సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ సుబ్రేంద్రు భట్టాచార్యకు అప్పగించారు. ఆ తర్వాత రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జె.సత్యనారాయణకు అప్పగించారు. కేసు విచారణను కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగిం చారు. అయితే విచారణలో అభియోగాలు రుజువు కాలేదని తేలింది.. తాజాగా తదుపరి చర్యలు నిలిపివేస్తూ దేవాదాయ శాఖ కార్యదర్శి వి.వినయ్ చంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయంతో ఉద్యోగ విరమణ పొందిన డిప్యూటీ ఈవోలు, ఏఈవోలు, సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు సహా పలువురికి ఊరట దక్కింది. ఊరట దక్కిన వారిలో ఆర్ ఉమాపతి, ఆర్ రఘునాథా చారి, ఎన్ చెంచులక్ష్మి, కె చిత్తరంజన్, ఎస్ గజపతి, కె గోవర్ధన్, ఇ రామచంద్రారెడ్డి, ఏ రఘురామిరెడ్డి, ఎం చంద్రశేఖరరెడ్డి, ఏవీ రమణమూర్తి, ఎం వెంగన్న, పీ ఆంజనేయులు, బి మల్లికార్జునమూర్తి, బీఆర్ గురురాజారావు, రావినూతల శ్రీరామ్‌లు ఉన్నారు. ఈ డాలర్ల కేసులో టీటీడీ ఆలయ ఓఎస్డీగా పనిచేసిన డాలర్ శేషాద్రిపై కూడా అభియోగాలు నమోదయ్యాయి.. ఆయన 2021లో చనిపో యారు. మొత్తం మీద డాలర్ల కేసులో 15మందికి ఊరట దక్కింది.

## టీసీఎస్‌కు రూ.99 పైసలకే 21.16 ఎకరాలు..

**విశాఖపట్నం:** టీసీఎస్‌కు భూముల కేటాయింపుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పెట్టుబడులు పెట్టే సంస్థలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంలో తప్పులేదని, కంపెనీల రాకతో రాష్ట్రానికి కలిగే లాభాలను పరిశీలించాలని సూచించింది. టీసీఎస్ రూ.1370 కోట్ల పెట్టుబడితో 12 వేల ఉద్యోగాలు ఇస్తామని చెబుతోందని కోర్టు పేర్కొంది. తక్కువ ధరకే భూమిని కేటాయించినా, సంస్థ రాకతో రాష్ట్రానికి మేలు జరుగుతుందని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ కేటాయింపులు తుది తీర్పుకు లోబడి ఉంటాయని తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశాఖపట్నంలో టీసీఎస్‌కు భూముల కేటాయింపుపై కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంలో తప్పులేదని.. కంపెనీల రాకతో రాష్ట్రానికి కలిగే లాభాలను పరిశీలించాలని సూచించింది. విశాఖలో కు భూమి కేటాయింపును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర అభివృద్ధి ప్రారంభ దశలో ఉందని హైకోర్టు తెలిపింది. టీసీఎస్‌నుఆకర్షించడానికి ప్రభుత్వం తక్కువ ధరకే భూమిని ఇచ్చి ఉండొచ్చని.. ఎంత ధరకు ఇస్తున్నారనేది కాదు, ఆ సంస్థ రావడం వల్ల రాష్ట్రానికి ఎంత లాభం జరుగుతుందో చూడాలని సూచించింది. టీసీఎస్ రూ.1370 కోట్ల పెట్టుబడితో 12 వేల ఉద్యోగాలు ఇస్తామని చెబుతోందని.. హైదరాబాద్, బెంగళూరు ఐటీతో ఎలా అభివృద్ధి చెందాయో అందరికి తెలుసని హైకోర్టు అభిప్రాయపడింది.

ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి చెందుతున్న సమయంలో పెట్టుబడులు చాలా ముఖ్యమని.. టీసీఎస్ వంటి పెద్ద సంస్థలు వస్తే రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని హైకోర్టు వ్యాఖ్యానించింది. అప్పుడు ఉద్యోగాలు వస్తాయి, ఆర్థికంగా కూడా ఎదుగుదల ఉంటుంది.. అందుకే ప్రభుత్వం తక్కువ ధరకే భూమిని కేటాయించి ఉండవచ్చని అభిప్రాయపడింది. ధర ఎంత అనే దానికంటే, సంస్థ రావడం వల్ల కలిగే లాభం ముఖ్యం అని వ్యాఖ్యానించింది. దేశవ్యాప్తంగా గమనిస్తే వివిధ రాష్ట్రాలు పెట్టుబడులను ఆకర్షించేందుకు కంపెనీలకు, సంస్థలకు నామమాత్రపు ధరకు భూమితో పాటుగా వివిధ ప్రోత్సాహకాలు ఇస్తున్న విషయాన్ని హైకోర్టు గుర్తు చేసింది. టీసీఎస్ రాకతో రాష్ట్రానికి మంచి జరుగుతుందని ఆశిద్దామంది.

రాష్ట్ర ప్రభుత్వం టీసీఎస్‌కు విశాఖపట్నంలో 21.16 ఎకరాల భూమిని లీజుకు ఇస్తోందని ప్రభుత్వ ప్రత్యేక తరఫు లాయర్ హైకోర్టుకు తెలిపారు. భూమి అమ్మడం లేదన్న విషయాన్ని గమనించాలని.. భూమిని అమ్మేస్తున్నట్లుగా పిటిషనర్ చేస్తున్న వాదనలో నిజం లేదని కోర్టుకు వివరించారు. దీనిపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ కేటాయింపులు తుది తీర్పుకు లోబడి ఉంటాయని.. మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ 21న విశాఖపట్నంలో కు 21.16 ఎకరాల భూమిని.. ఒక్కో ఎకరాకు రూ.99 పైసల చొప్పున కేటాయించింది. కంపెనీకి తక్కువ ధరకు భూమి కేటాయించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ ప్రాపర్టీ అండ్ ఎన్విరాన్‌మెంటల్ రైట్స్ (ఎస్‌పీసీపీఈఆర్) అధ్యక్షుడు నక్కా నమ్మి ఈ పిటిషన్ వేశారు. రూ.529 కోట్ల విలువైన స్థలాన్ని తక్కువ ధరకు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని పిటిషన్‌లో ఆరోపించారు.

## కొత్తగా రైల్వే లైన్.. నేరుగా కర్ణాటకకు

**ఆంధ్రప్రదేశ్:** కర్నూలు నుండి ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయం మీదుగా కర్ణాటకలోని తోర్నగల్ వరకు కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఎంపీ, ఎమ్మెల్యేలు రైల్వే మంత్రిని కలిసి విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ రైల్వే లైన్ సర్వే, డీపీఆర్ కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ మార్గం కర్నూలు జిల్లా వాసులకు, మంత్రాలయం వచ్చే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మరో కొత్త రైల్వే లైన్‌కు సంబంధించి కీలక ముందడుగు పడింది. కర్నూలు నుంచి ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయం మీదుగా కర్ణాటక వరకు రైలు మార్గం తెరపైకి వచ్చింది. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగే శ్వరరెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కలిసి ఒక ప్రతిపాదన చేశారు. కర్నూలు నుంచి తోర్నగల్ వరకు రైల్వే లైన్ నిర్మించాలని వారు కోరారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా దీని గురించి రైల్వే మంత్రికి లేఖ రాశారు. తాజాగా ఎంపీ, ఎమ్మెల్యే కలిసి విజ్ఞప్తి చేయడంతో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరగా సానుకూలంగా స్పందించారు.

గతంలో కర్నూలు నుంచి మంత్రాలయం రోడ్డు స్టేషన్ వరకు కొత్త రైల్వే లైన్ వేయాలని ప్రతిపాదించారు. దీనిపై రైల్వే అధికారులు రెండుసార్లు సర్వే కూడా చేశారు. అయితే 2019లో అధికారులు ఒక నివేదిక ఇచ్చారు. ఆ నివేదిక ప్రకారం 101 కి.మీ మార్గాన్ని నిర్మించడానికి రూ.1784.68 కోట్లు ఖర్చవుతుందని.. అంత డబ్బు పెట్టినా లాభం ఉండదని.. నిర్వహణకు కూడా డబ్బులు కావాలి అని తేల్చారు. ఆ తర్వాత రైల్వే అధికారులు ఈ ప్రాజెక్టును పట్టించుకోలేదు. తాజాగా కర్నూలు నుంచి ఎమ్మిగనూరు, ఆదోని మీదుగా కర్ణాటకలోని తోర్నగల్ వరకు కొత్త రైల్వే లైన్ వేస్తే ఉపయోగంగా ఉంటుందని భావిస్తున్నారు.


ప్రస్తుతం తోర్నగల్ వెళ్లాలంటే గుంతకల్లు, బళ్లారి మీదుగా వెళ్లాలి. కర్నూలు నుంచి ఎమ్మిగనూరు, ఆదోని మీదుగా తోర్నగల్ వరకు రైల్వే లైన్ నిర్మిస్తే ప్రయాణం సులువు అవుతుంది అంటున్నారు. అలాగే తోర్నగల్‌లో జిందాల్ ఉక్కు ఫ్యాక్టరీ కూడా ఉంది.. గనులు ఉన్నాయి. దీనివల్ల ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని.. రైల్వే లైన్ వస్తే కర్నూలు జిల్లా వాసులకు ఎంతో మేలు జరుగుతుందంటున్నారు. తోర్నగల్లు–గుంతకల్లు మార్గంలో రైళ్ల రద్దీని తగ్గించడానికి ఈ కొత్త రైలు మార్గం ప్రత్యామ్నాయంగా ఉంటుంది అంటు న్నారు. అలాగే కర్ణాటక నుంచి మంత్రాలయం వచ్చే భక్తులకు వారికి ఈ రైలు మార్గం ఉపయోగంగా ఉంటుందని భావిస్తున్నారు.

ఈ రైల్వే లైన్‌తో కర్నూలు, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆదోని నియోజకవర్గాల ప్రజలకు అనుకూలంగా ఉంటుందంటున్నారు. ఈ కొత్త రైలు మార్గం ప్రతిపాదనలపై రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. ఈ రైల్వే లైన్‌కు సంబంధించిన సర్వే, డీపీఆర్ తయారు చేసేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని కూడా కేంద్రమంత్రి తమతో చెప్పారన్నారు. మొత్తం మీద ఏపీలో మరో కొత్త రైల్వే లైన్‌కు సంబంధించి కేంద్రం నుంచి సానుకూలత వచ్చింది.. దీనిపై త్వరలోనే పూర్తిగా క్లారిటీ రానుంది.

## పట్టుబడిన నగదుపై కోర్టు సంచలన నిర్ణయం

**ఆంధ్రప్రదేశ్:** మద్యం కుంభకోణం కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో అవకతవకలు జరిగినట్టు ఆరోపణలు రావడంతో దీనిపై దర్యాప్తునకు సిట్‌ను నియమించారు. సిట్ దర్యాప్తులో అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించి హైదరాబాద్‌లో డొంక కదిలింది. శంషాబాద్ సమీపంలోని ఓ ఫామ్ హౌస్‌లో ఏసీబీ అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. అట్టపెట్టల్లో దాచిన ఈ మొత్తాన్ని రూ.11 కోట్లుగా అధికారులు తేల్చారు. ఏపీ లిక్కర్ కుంభకోణం కేసులో సీజ్ చేసిన నగదు విషయంలో అవినీతి నిరోధక విభాగం (ఏసీబీ) న్యాయస్థానం గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. స్వాధీనం చేసుకున్న ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఆదేశించింది. విజయవాడ ఎస్బీఐ మాచవరం బ్రాంచ్‌లో ఈ మొత్తం డిపాజిట్ చేయాలని జారీ కోర్టు స్పష్టం చేసింది. హైదరాబాద్ శంషాబాద్ సమీపంలోని కాచారంలో ఓ ఫామ్‌హౌస్ నుంచి అట్టపెట్టలో దాచిన రూ. 11 కోట్ల నగదు బుధవారం స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. దీని గురించి కోర్టులో మెమో దాఖలు చేసిన సిట్ అధికారులు.. నగదు గురించి తెలియజేశారు. ఈ క్రమంలో న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో రూ. 11 కోట్ల నగదును మాచవరం ఎస్బీఐ బ్రాంచ్‌లో డిపాజిట్ చేయనున్నారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం విధానంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై సిట్‌తో దర్యాప్తు చేయిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే సిట్ అధికారులు పలువుర్ని విచారించారు. ఆ క్రమంలో ఏ 40 వరుణ్ ఇచ్చిన సమాచారంతో శంషాబాద్ శివారులోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో రూ.11 కోట్ల నగదును సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించారు. నగదుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సమర్పించడంతో న్యాయమూర్తి పైవిధంగా ఆదేశించారు. కాగా, నగదు లభ్యమైన ఫామ్‌హౌస్ మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్‌కేసిరెడ్డిదిగా చెబుతున్నారు. కాగా, సిట్ ఛార్జ్‌షీట్‌లో పలు ప్రముఖ లిక్కర్ బ్రాండ్ల పేర్లను చేర్చింది.

ఇదిలా ఉండగా ఈ కేసులో నిందితులైన రాజ్ కసిరెడ్డి, గోవిందప్ప బాలాజీతోపాటు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డిలను అరెస్ట్ చేశారు. వారిని విచారించిన సిట్ అధికారులు.. విచారణలో వాళ్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా పలువుర్ని అదుపులో తీసుకున్నారు. వారిలో బునేటి చాణక్య, వరుణ్, వినయ్ తదితరులు ఉన్నారు. రాజంపేట ఎంపీ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిథున్ రెడ్డి, వైసీపీ సీనియర్ నేత, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలు ఈ కేసులో అరెస్టై ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న విషయం తెలిసిందే. వీళ్లు బెయిల్ కోసం పెట్టుకున్న పిటిషన్లను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. కాగా, ఈ కేసులో నిందితులుగా పేర్కొన్న పలువురు విదేశాల్లో ఉన్నారని, వారిని సైతం వెనక్కి రప్పిచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని సిట్ అధికారులు చెబుతున్నారు.



# పవన్‌ను కలిసిన దేవరకొండ..

విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్డమ్' విడుదల కానున్న వేళ, చిత్ర బృందం పవన్ కళ్యాణ్ ను కలిసింది. 'ఉస్తాద్ భగత్ సింగ్' సెట్స్ లో పవన్ కళ్యాణ్ ను కలిసి, ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ కొత్త లుక్ లో కనిపించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ నటించిన పాన్ ఇండియా మూవీ 'కింగ్డమ్' విడుదలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 2023 జనవరిలో అనౌన్స్ చేయబడిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్.. రెండున్నరేళ్ల తర్వాత ప్రేక్షకుల ముందుకు రానుంది. మరికొన్ని గంటల్లో ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున థియేటర్లలో విడుదల కానుంది. అయితే రిలీజ్ కు ముందు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ను విజయ్ దేవరకొండ మీట్ అవ్వడం అందరి దృష్టిని ఆకర్షించింది.

పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్'. హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోస్ లో పవన్, శ్రీలీల మధ్య ఓ సాంగ్ షూట్ చేస్తున్నారు. అయితే బుధవారం సెట్స్‌లో 'కింగ్డమ్' టీమ్ ప్రత్యక్షమైంది. సినిమా విడుదల వేళ చిత్ర బృందం పవన్ పవన్ కళ్యాణ్‌ను కలిశారు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో తెలియజేశారు.

"ఇదంతా పూర్తి వృత్తంలో జరుగుతుంది. ఆయన్నుంచి శుభాకాంక్షలు అందుకున్న 'కింగ్‌డమ్' ఫ్యామిలీకి ఇది ఒక పవర్ ప్యాక్డ్ మూమెంట్. 'ఉస్తాద్ భగత్ సింగ్' సెట్స్‌లో పవన్‌కళ్యాణ్ ని కలిసే అదృష్టం ఈరోజు టీమ్‌కు లభించింది. అక్కడ ఆయన టీమ్ మొత్తానికి తన బెస్ట్ విషెష్ అందజేశారు" అని సితార ఎంటర్టైన్మెంట్స్ సంస్థ ఎక్స్ లో పోస్ట్ పెట్టింది. దీనికి విజయ్ దేవరకొండ స్పందిస్తూ.. "పవన్ కళ్యాణ్ సార్ ని కలవడం చాలా బాగుంది. ఆయన మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించారు. ఆయన ఒంటరిగా, నిశ్శబ్దంగా ఉండటం ఇష్టం అని చెప్పినప్పటికీ, మేము కాసేపు మాట్లాడుకున్నాం. మేము ఆయన ఆశీస్సులు తీసుకున్నాం. ఆయన ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని పోస్ట్ పెట్టారు.

పవన్ కళ్యాణ్‌ను 'కింగ్డమ్' టీం కలిసిన ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఇందులో విజయ్ దేవరకొండ, పవన్ లతో పాటుగా హీరోయిన్లు శ్రీలీల, భాగ్యశ్రీ బోర్సే, నిర్మాత సూర్యదేవర నాగవంశీలను మనం చూడొచ్చు. కింగ్డమ్ ప్రెస్ మీట్ తర్వాత టీం నేరుగా ఉస్తాద్ భగత్ సింగ్ సెట్స్ కు వెళ్లి ఏపీ డిప్యూటీ సీఎంని కలిసినట్లు తెలుస్తోంది. పవన్ కోటు ధరించి కొత్తగా కనిపించడంతో అభిమానులు ఎగ్జైట్ అవుతున్నారు.



# మళ్లీ నటుడిగా పుట్టి తీరతాడు..



ఆదివారం విత్ స్టార్ మా పరివారం షోలో ఫ్రెండ్‌షిప్ డేని సెలబ్రేట్ చేసుకున్నారు. యాంకర్ శ్రీముఖి హోస్ట్ చేస్తున్న ఈ షో లేటెస్ట్ ఎపిసోడ్‌కి సెలబ్రిటీలు తమ ఫ్రెండ్స్‌తో వచ్చారు. ఈ సందర్భంగా షోకి గెస్టుగా నటుడు బాబు మోహన్ వచ్చారు. తన చిరకాల మిత్రుడు, దివంగత కోట శ్రీనివాసరావుతో తన బంధం గురించి బాబు మోహన్ పంచుకున్నారు. కోట ఫోటోని చూస్తూ బాబు ఎమోషనల్ అయ్యారు. ఆగస్ట్ 3 ఫ్రెండ్‌షిప్ డే కావడంతో ఛానల్స్ అన్నీ స్పెషల్ ఈవెంట్స్ చేస్తున్నాయి. ఇందులో భాగంగా స్టార్ మా పరివారం షోలో కూడా ఫ్రెండ్‌షిప్ డే స్పెషల్ అంటూ సెలబ్రేట్ చేశారు. ఇందులో భాగంగా నటుడు బాబు మోహన్‌ని గెస్టుగా పిలిచారు. ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా నా బెస్టు ఫ్రెండ్, లెజెండరీ యాక్టర్ బాబు మోహన్ గారిని పిలుస్తున్నానంటూ శ్రీముఖి అనౌన్స్ చేసింది. బాబు మోహన్ రాగానే శ్రీముఖి ఆప్యాయంగా హగ్ చేసుకుంది. ఇక మిగిలిన సెలబ్రిటీలంతా బాబు మోహన్‌తో సరదాగా ఆడిపాడారు. ఇక బాబు మోహన్- కోట శ్రీనివాసరావుని ప్రేమగా హగ్ చేసుకుంటున్న ఫొటో ఫ్రేమ్‌ని ఆయనకి గిఫ్ట్‌గా ఇచ్చింది శ్రీముఖి. ఇది చూసి బాబు ఎమోషనల్ అయ్యారు. కోటన్న మళ్లీ నటుడిగా పుట్టి తీరతాడు అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. దీంతో శ్రీముఖి ఆయన్ని దగ్గరికి తీసుకొని ఓదార్చింది.

### బాపు రమణల్లా ఎప్పటికీ...

ఇక ఈ ఎపిసోడ్‌కి వచ్చిన రచయిత అనంత శ్రీరామ్ ఇంట్రెస్టింగ్ కామెంట్లు చేశారు. బాపు రమణల స్నేహం గురించి మన తెలుగువారంతా చెప్పుకుంటూ ఉంటారు.. ఇప్పటినుంచి బాబు మోహన్- కోట శ్రీనివాసరావు గారి స్నేహం కూడా శాశ్వతంగా సువర్ణాక్షరాలతో అలా ఈ సినిమా చరిత్రలో లిఖించబడుతుందని ఈ వేదిక సాక్షిగా తెలియజేస్తున్నా అంటూ అనంత శ్రీరామ్ చెప్పారు. ఇలా ప్రోమో అయితే చాలా ఎమోషనల్‌గా ఉంది. వయో భారం, అనారోగ్య సమస్యల కారణంగా కోట శ్రీనివాసరావు (83) జులై 13న కన్నుమూశారు. ఆయన మృతి చలనచిత్ర రంగానికి తీరని లోటు అంటూ చిరంజీవి, వెంకటేష్ సహా సెలబ్రిటీలంతా విచారం వ్యక్తం చేశారు. ఇక కోటతో ఎన్నో సినిమాల్లో కలిసి నటించిన బాబు మోహన్, బ్రహ్మానందం లాంటి నటులైతే కన్నీరుమున్నీరయ్యారు. కోట శ్రీనివాసరావు పార్థివదేహాన్ని చూసి బాబు మోహన్ ఎమోషనల్ అయ్యారు.

# కష్టకాలంలో నా వెంటే..



కష్టకాలంలో దర్శకుడు దేవా కట్టా తన వెన్నంటే ఉన్నారని నటుడు సాయి దుర్గా తేజ్ అన్నారు. గురువారం నిర్వహించిన 'మయసభ' ట్రైలర్ విడుదల వేడుకలో దేవాతో ఉన్న అనుబంధాన్ని తేజ్ గుర్తుచేసుకున్నారు. "దేవా కట్టాతో నాకు పదేళ్లుగా పరిచయం ఉంది. ఆయన తెరకెక్కించిన 'ఆటోనగర్ సూర్య' సినిమా నాపై ప్రభావం చూపింది. అప్పట్లో.. ఆ మూవీ టీజర్ చూసిన వెంటనే ఆయనకు ఫోన్ చేసి నన్ను నేను పరిచయం చేసుకున్నా. తర్వాత జిమ్‌లో కలుసుకునేవాళ్లం. నాతో సినిమా చేయమని విజ్ఞప్తి చేసేవాడిని. అలా 2021లో మా కాంబినేషన్‌లో 'రిపబ్లిక్' వచ్చింది. నా జీవితాన్ని మార్చేసిన ఘటన అదే సమయంలో జరిగింది (రోడ్డు ప్రమాదాన్ని ఉద్దేశించి). ఆ కష్టకాలంలో నా వెన్నంటే ఉన్న వ్యక్తి ఆయన. నేను కోరుకున్నట్టుగానే 'రిపబ్లిక్' క్లైమాక్స్ క్రియేట్ చేశారు. 'మయసభ' గురించి దేవా గతంలోనే చెప్పారు. నేను నటిస్తానంటే.. ఆడిషన్ ఇవ్వమన్నారు "ఆది పినిశెట్టి నేను కలిసి డ్యాన్స్, కిక్ బాక్సింగ్ వంటివి ప్రాక్టీస్ చేసేవాళ్లం. నా లైఫ్‌లో ఓ విలన్ ఉన్నాడు. అతడెవరో కాదు చైతన్యరావు. అతడు నటించిన '30 వెడ్స్ 21' వెబ్‌సిరీస్ చూసిన మా అమ్మ నా పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చింది. 'ఆ అబ్బాయి పెళ్లి చేసుకున్నాడు. నువ్వెందుకు చేసుకోవురా' అని అడిగింది. 'కంగారు పడకండి చేసుకుంటా అని చెప్పా" సరదాగా పేర్కొన్నారు. ఆది పినిశెట్టి చైతన్య రావు ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'మయసభ'. దేవా కట్టా, కిరణ్ జయ్ కుమార్ దర్శకత్వం వహించారు. ఇద్దరు స్నేహితులు.. రాజకీయ ప్రత్యర్థులుగా ఎలా మారారన్నది క్లుప్తంగా ఈ సినిమా కథాంశం. ఈ మూవీ నేరుగా ఓటీటీ 'సోనీలివ్' లో ఆగస్టు 7న విడుదల కానుంది. ఈ సినిమాని మూడు భాగాలుగా ప్లాన్ చేసినట్టు దేవా కట్టా తెలిపారు.

# మళ్లీ దొరికేసిన సమంత..



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత, డైరెక్టర్ రాజ్ నిడిమోరుల మధ్య డేటింగ్ రూమర్స్ కొనసాగుతున్నాయి. వీరిద్దరూ కలిసి ముంబైలో ఒకే కారులో డిన్నర్ కి వెళ్లడం హాట్ టాపిక్ గా మారింది. గతంలో 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వెబ్ సిరీస్‌లలో వీరిద్దరూ కలిసి పనిచేశారు. తరచూ కలిసి కనిపిస్తుండటంతో త్వరలోనే తమ బంధాన్ని అధికారికంగా ప్రకటిస్తారేమో అని నెటిజన్లు భావిస్తున్నారు.

సౌత్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు, డైరెక్టర్ రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నట్లు కొంతకాలంగా రూమర్స్ వస్తున్నాయి. ఇద్దరూ కలిసి హాలిడేకి వెళ్తుండటం, రెగ్యులర్ గా కలిసి కనిపిస్తుండటంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరుతోంది. వీటిపై వీరిద్దరూ ఇప్పటి వరకూ స్పందించలేదు. అలా అని పబ్లిక్ గా తిరగడం ఆపలేదు. సామ్ స్వయంగా తన ఇన్స్టాగ్రామ్ లో రాజ్‌తో కలిసి ఉన్న ఫోటోలను షేర్ చేస్తున్నారు. ఇప్పుడు లేటెస్టుగా రాజ్ - సామ్ ఒకే కారులో వెళ్తూ కనిపించడంతో మరోసారి వార్తల్లో నిలిచారు.

ముంబై వీధుల్లో సమంత - రాజ్ నిడిమోరు కలిసి ఒకే కారులో పయనిస్తూ కనిపించారు. ఫొటోగ్రాఫర్లు ఆ దృశ్యాలను తమ కెమెరాల్లో బంధించారు. వీరిద్దరూ కలిసి ఓ రెస్టారంట్‌కు డిన్నర్‌కు వెళ్లి వస్తున్నట్లు తెలుస్తోంది. సామ్ ఇందులో క్యాజువల్ టీ షర్ట్ లో నవ్వుతూ కనిపించారు. ఇద్దరూ రిలేషన్ షిప్ లో ఉన్న పుకార్లు షికార్లు చేస్తున్న తరుణంలో, ఒకే కారులో వెళ్తున్న వీడియో వైరల్ అవ్వడం సోషల్ మీడియాలో డిస్కషన్ టాపిక్ అయింది.

రాజ్–డీకే సంయుక్తంగా తెరకెక్కించిన 'ది ఫ్యామిలీమ్యాన్ సీజన్ 2' వెబ్ సిరీస్ లో సమంత నటించారు. అప్పుడు ఆమె అక్కినేని నాగ చైతన్యతో వైవాహిక బంధంలో ఉన్నారు. సామ్ విడాకులు తీసుకున్న తర్వాత, రాజ్–డీకే దర్శకత్వంలో 'సిటాడెల్: హనీ బన్నీ' అనే మరో వెబ్ సిరీస్ లో నటించారు. ఆ సమయంలోనే రాజ్–సామ్ మధ్య సాన్నిహిత్యం పెరిగిందని, ఈ క్రమంలో డేటింగ్ చేస్తున్నారని వార్తలు ప్రచారంలో ఉన్నాయి. సమంత నిర్మాణంలో రూపొందిన 'శుభం' సినిమాకి కూడా రాజ్ వర్క్ చేశారు.

'శుభం' రిలీజైన తర్వాత రాజ్ భుజంపై తల వాల్చిన ఫోటోని సమంత షేర్ చేశారు. ఆ తర్వాత పికిల్‌బాల్ ఆడుతూ కనిపించారు. ఇటీవల ఫారిన్ ట్రిప్ లో రాజ్ - సామ్ చట్టాపట్టాలేసుకుని తిరుగుతున్న ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఇప్పుడు ఇద్దరూ కారులో వెళ్తూ వార్తల్లో నిలిచారు. ఇలా సమంత - రాజ్ తరచుగా కలిసి కనిపిస్తుండటంతో, వారిద్దరూ తమ రిలేషన్ గురించి చెప్పకనే చెబుతున్నారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే తమ బంధాన్ని అధికారికంగా ప్రకటిస్తారేమో అని అంటున్నారు.




# ఆమెను ఎంజాయ్ చేయనీయండి..

తమిళ చిత్ర పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఎక్కువగా ఉందని.. దీని వల్ల తన స్నేహితురాలు ఎంతో ఇబ్బంది పడిందని ఇటీవల రమ్య మోహన్ అనే ఓ సైకియాట్రిస్ట్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. అందులో హీరో విజయ్ సేతుపతి కూడా ఆమెను ఇబ్బందిపెట్టారని పేర్కొనడంతో అందరూ షాక్ అయ్యారు. సేతుపతి మీద క్యాస్టింగ్ కౌచ్ ఆరోపణలు రావడం ఏంటని పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు. ఈ వివాదంపై విజయ్ సేతుపతి తాజాగా స్పందించారు. ఆమె ఆరోపణలను ఖండిస్తూ, ఈ విషయంలో తన ఫ్యామిలీ ఎంతో బాధ పడిందని తెలిపారు. ఆమెపై తన టీమ్ సైబర్ క్రైమ్‌లో కంప్లెయింట్ చేసినట్లు చెప్పారు. "నేనేంటో నాకు తెలుసు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు నన్ను బాధించలేవు. ఎన్నో ఏళ్లుగా నన్ను చూస్తున్న వాళ్లంతా ఆమె ఆరోపణలు చూసి నవ్వుకున్నారు. కానీ నా ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ఎంతో కలత చెందారు. వాటిని పట్టించుకోవద్దని ఇంట్లో వాళ్ళతో చెప్పాను. ఆమె ఫేమస్ కావడం కోసం కావాలనే ఇలా చేస్తోంది. కొన్ని నిమిషాలపాటు ఆమె ఫేమ్ అవుతుంది. పాపం ఎంజాయ్ చేయనీయండి అని వారితో చెప్పాను. ఇప్పటికే సైబర్ క్రైమ్‌లో మా టీం ఆమెపై ఫిర్యాదు చేసింది. ఏడేళ్లుగా నేను ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. ఇప్పటివరకూ దేనికీ నేను భయపడలేదు. ఇలాంటివి నన్ను ఏమీ చేయలేవు" అని విజయ్ సేతుపతి అన్నారు.

కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని చెబుతూ రమ్య మోహన్ అనే ఓ సైకియాట్రిస్ట్, ఆర్టిస్ట్ ఎక్స్ లో పోస్ట్ పెట్టింది. విజయ్ సేతుపతి కారణంగా తన ఫ్రెండ్ చాలా ఇబ్బంది పడిందని, తన స్నేహితురాలు మానసికంగా కుంగుబాటుకు గురైందని రాసుకొచ్చింది. ఆమె తన పోస్ట్‌ను కొన్ని గంటల్లోనే డిలీట్ చేసినప్పటికీ, అప్పటికే అది వైరల్ అయిపోయింది. సేతుపతి అభిమానులు ఆమెపై ఫైర్ అయ్యారు. అలాంటి మంచి మనిషిపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని కామెంట్స్ పెట్టారు. అది నిజమే అయితే ఆ ట్వీట్ ఎందుకు డిలీట్ చేశావని ప్రశ్నించారు. దీంతో ఆ మహిళ వివరణ ఇచ్చింది. కోపంలో ఇలా చేశానని, దానిపై ఇంత చర్చ జరుగుతుందని ఊహించలేదని తెలిపింది. తన ఫ్రెండ్ గోప్యత కోసం ఆ పోస్ట్ తొలగించినట్లు చెప్పింది.

ఇక విజయ్ సేతుపతి సినిమాల విషయానికొస్తే, నిత్యా మీనన్ తో కలిసి ఆయన నటించిన 'సార్ మేడమ్' చిత్రం ఆగస్టు 1న తెలుగులో విడుదల కానుంది. మరోవైపు పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో సేతుపతి ఓ పాన్ ఇండియా మూవీలో నటిస్తున్నారు. ప్రస్తుతానికి '%ూబతీఱ రావ్ష్త్రబజూఖ్ష్త్రఱ%' అనే వర్కింగ్ టైటిల్ తో పిలుచుకుంటున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది.




# 'మయసభ' ట్రైలర్..

## రాజకీయ ప్రత్యర్థులుగా మారిన ఇద్దరు మిత్రుల కథ!!

విలక్షణ దర్శకుడు దేవా కట్టా సారథ్యంలో 'మయసభ' అనే వెబ్ సిరీస్ రూపొందించిన సంగతి తెలిసిందే. ఇందులో ఆది పినిశెట్టి, చైతన్య రావు ప్రధాన పాత్రల్లో నటించారు. సాయి కుమార్, దివ్య దత్తా, నాజర్, రవీంద్ర విజయ్, శత్రు, తాన్య రవిచంద్రన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దేవా కట్టా చెప్పనప్ప టికీ ఈ సిరీస్ దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖ ర్ రెడ్డి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుల నిజ జీవిత పాత్రల ఆధారంగా రూపొందించారనే విషయం టీజర్‌తో స్పష్ట మైంది. సోనీలివ్ ఓటీటీలో ఆగస్టు 7 నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇద్దరు మిత్రులు వేర్వేరు ఐడియాలజీతో రాజకీయ ప్రత్యర్థులు గా ఎలా మారారనే ఆసక్తికరమైన కథాంశం తో ఈ పొలిటికల్ వెబ్ సిరీస్ తెరకెక్కింది.



# హిట్ కొట్టాం..

విజయ్ దేవరకొండహీరోగా నటించిన 'కింగ్డమ్' సినిమా గురువారం విడుదలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్మిక తాజాగా పోస్టు పెట్టారు. "విజయ్.. నీకు, నిన్ను అభిమానించే వారికి ఈ విజయం ఎంత కీలకమైందో నాకు తెలుసు. మనం హిట్‌కొట్టాం" అంటూ ఆనందం వ్యక్తం చేశారు. రష్మిక ట్వీట్‌పై విజయ్ దేవరకొండ స్పందించారు. 'మనం హిట్‌కొట్టాం' అని పేర్కొన్న ఆయన హార్ట్ ఎమోజీ జోడించారు.

'ఈసారి మనం హిట్ కొడుతున్నాం అన్నా' అని తన అభిమానులంతా ఆకాంక్షిస్తున్నారని విజయ్ ప్రమోషన్స్‌లో పలుమార్లు ప్రస్తావించారు. అలా 'మనం కొడుతాం' అనే డైలాగ్ ఇటీవల సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపించింది. ఆ ఉద్దేశంతోనే రష్మిక 'మనం హిట్ కొట్టాం' అని పేర్కొన్నారు. సినిమా విడుదలకు ముందు 'కింగ్డమ్' టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్'లో కలిసి నటించిన విజయ్- రష్మిక స్నేహితులనే సంగతి తెలిసిందే. మరోవైపు, పలువురు హీరోలు 'కింగ్డమ్' బృందానికి విషెస్ తెలిపారు. నారా రోహిత్, మంచు మనోజ్, సందీప్ కిషన్ తదితరులు ఈ మేరకు పోస్టులు పెట్టారు. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామాగా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన చిత్రమిది. విజయ్‌తోపాటు ఆయన సోదరుడిగా నటించిన సత్యదేవ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. సినిమాలో విజువల్స్, నేపథ్య సంగీతం, ఎమోషన్స్ కీలకం.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,